

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 09 సంచిక:251 గురువారం 29 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




పులివెందుల ఓటమిని జీర్ణించుకోలేకే జగన్ సవాళ్లు: మంత్రి సత్యకుమార్

కదిలించే వార్త అక్టోబర్ 28

- ఓటమిని జీర్ణించుకోలేకే జగన్ హింసను రెచ్చగొడుతున్నారన్న సత్యకుమార్
- నామినేషన్లప్పుడు కనిపించకుండా, ఇప్పుడు సవాళ్లు విసురుతున్నారని విమర్శ
- ప్రజాస్వామ్యవాదిగా మారాలని జగన్‌కు హితవ

2



కదిలించే వార్త అక్టోబర్ 28

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా.. కొత్త తేదీలు ఇవే!


- ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ
- పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు
- నవంబర్ 3కి బదులుగా 5వ తేదీన పోలింగ్
- నవంబర్ 5కి బదులుగా 7వ తేదీన ఓట్ల లెక్కింపు

2

తుపాను బాధితులకు భారీ ప్యాకేజి ప్రకటించిన చంద్రబాబు..

కదిలించే వార్త అక్టోబర్ 28

- అర్నబ్ తుపాను బాధితుల కోసం ఏపీ ప్రభుత్వం భారీ పరిహార ప్యాకేజీ
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, ఇళ్ల నష్టానికి ఆర్థిక సాయం
- వ్యవసాయ, ఉద్యాన పంటలకు హెక్టారుకు రూ. 35,000 వరకు పరిహారం
- తుఫాను నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక, కేంద్ర బృందాన్ని కోరిన సీఎం
- ప్రతీ బాధితుడికి పారదర్శకంగా సాయం అందిస్తామని చంద్రబాబు హామీ



కదిలించే వార్త అక్టోబర్ 28

అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని, నష్టపోయిన చివరి వ్యక్తికి కూడా న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. తుపాను అనంతర సహాయక చర్యలు, నష్టపరిహారంపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుపాను బాధితుల కోసం ప్రభుత్వం భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఇళ్లు, పంటలు, పశువులు, వ్యాపారాలు నష్టపోయిన వారికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని, వీలైనంత వేగంగా పరిహారం అందించి వారిని తిరిగి నిలబెడతామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ప్యాకేజీ పారదర్శకంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందని సీఎం తెలిపారు. తక్షణ సహాయం కింద తుపాను ప్రభావిత కుటుంబాలకు

- మిగతా2లో...



కదిలించే వార్త అక్టోబర్ 28

అర్నబ్ తుపాను: రైతుల కోసం ప్రత్యేక చర్యలు..

- అర్నబ్ తుపాను నేపథ్యంలో వ్యవసాయ శాఖ పూర్తి అప్రమత్తం
- రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశం
- క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని సూచన

2

తుపాను ప్రభావం తగ్గే వరకు క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి

కదిలించే వార్త అక్టోబర్ 28



- అర్నబ్ తుపాను సహాయక చర్యలపై జిల్లాల కలెక్టర్లతో పవన్ కళ్యాణ్ సమీక్ష
- సహాయ చర్యలు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు
- విద్యుత్, రహదారులను వెంటనే పునరుద్ధరించాలని సూచన
- కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని నష్టంపై ప్రత్యేకంగా ఆరా తీసిన పవన్ కళ్యాణ్

2



పులివెందులలో వైసీపీకి ఎదురుదెబ్బ.. టీడీపీలోకి 20 కుటుంబాలు

కదిలించే వార్త అక్టోబర్ 28

- పులివెందులలో వైసీపీకి షాక్
- టీడీపీలో చేరిన 20 వైసీపీ కుటుంబాలు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

2

తుపాను వేళ ఏపీకి అండగా తెలంగాణ ప్రభుత్వం..

సాయానికి సిద్ధమన్న భట్టి

2

కదిలించే వార్త అక్టోబర్ 28

- ఉత్తరాంధ్రను అతలాకుతలం చేసిన అర్నబ్ తుపాను
- విపత్తులో ఏపీకి సాయం చేసేందుకు ముందుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఫోన్ చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విద్యుత్ పునరుద్ధరణ పనులకు సిబ్బంది, సామగ్రి పంపుతామని హామీ
- తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి గొట్టిపాటి
- ఇప్పటికే సహాయక చర్యల కోసం 6,000 మంది సిబ్బందిని మోహరించిన ఏపీ ప్రభుత్వం





కదిలించే వార్త అక్టోబర్ 28

అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత..

2

- ఏపీకి మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన
- అర్నబ్ తుపాను ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు
- రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన
- కోస్తాంధ్ర, యానాంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి గంటకు 110 కి.మీ వేగంతో బలమైన గాలులు
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

పులివెందుల ఓటమిని జీర్ణించుకోలేకే జగన్ సవాళ్లు: మంత్రి సత్యకుమార్

-మొదటిపేజీ **తరువాయి**

స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున పులివెందులలోనే ఉంటా, ఎవరొస్తారో రండి చూస్తానంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడప జిల్లాలో, ముఖ్యంగా పులివెందులలో నామినేషన్ల ప్రక్రియ ముగిసేనాటికి పార్టీ ఎదుర్కొన్న పరాభవాన్ని జీర్ణించుకోలేక, పోలింగ్ నాడు హింసను రెచ్చగొట్టడానికే జగన్ ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.ఏ"నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి కడపలో సీన్ రివర్స్ అయి తాను, తన పార్టీ 'పడక' ఎక్కడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే పోలింగ్ నాడు హింసను రెచ్చగొట్టే దురుద్దేశం ఆయన వ్యాఖ్యలతో స్పష్టమైంది" అని విమర్శించారు. దశాబ్దాలుగా తన కుటుంబం అనుసరించిన హింసా రాజకీయాలనే జగన్ కొనసాగించాలనుకుంటున్నారని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ఆయనకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. "నామినేషన్ల సమయంలో ప్యాలెస్‌కు పరిమితమై, విత్ డ్రాయల్స్ సమయంలో ముఖం చాటేసి, అన్నీ అయిపోయిన తర్వాత ఇప్పుడు చొక్కా మడతపెట్టడంలో ఆంతర్యం ఏమిటి?" అని సత్యకుమార్ నిలదీశారు. ఎన్నికలను వాయిదా వేయించడానికి జగన్ చేసిన ప్రయత్నాలను సుప్రీంకోర్టు అడ్డుకుందన్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జగన్ తనను తాను సంస్కరించుకుని, ప్రజాస్వామ్యవాదిగా మారే ప్రయత్నం చేయాలని హితవు పలికారు.

తుపాను వేళ ఏపీకి అండగా తెలంగాణ ప్రభుత్వం.. సాయానికి సిద్ధమన్న భట్టి

-మొదటిపేజీ **తరువాయి**

అర్నబ్ తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు, ముఖ్యంగా విద్యుత్ పునరుద్ధరణ పనులకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. తుపాను తీవ్రత, ఏపీలో జరిగిన నష్టం గురించి భట్టి విక్రమార్క ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో నష్టాన్ని తగ్గించడానికి, వీలైనంత త్వరగా పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడానికి చేపడుతున్న చర్యలను మంత్రి గొట్టిపాటి ఆయనకు వివరించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ప్రజల భద్రత కోసం తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి తెలిపారు. ఈ కష్టకాలంలో ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల కోసం అవసరమైతే సిబ్బందిని, అవసరమైన సామగ్రిని పంపడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ హామీతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు మరింత వేగవంతం అవుతాయని భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన సహాయ హస్తానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలుస్తామన్న భట్టి విక్రమార్కకు, తెలంగాణ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ సహకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంతకుముందు, తుపాను సహాయక చర్యల కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 6,000 మంది అనుభవజ్ఞులైన సిబ్బందిని రంగంలోకి దించినట్లు గొట్టిపాటి తెలిపారు. తుఫాను పునరుద్ధరణ పనుల్లో అనుభవం ఉన్న అధికారులు, ఫీల్డ్ సిబ్బందిని అత్యవసర సేవల కోసం సిద్ధం చేశామన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో డైరెక్టర్ల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆయన వివరించారు.

పులివెందులలో వైసీపీకి ఎదురుదెబ్బ.. టీడీపీలోకి 20 కుటుంబాలు

-మొదటిపేజీ **తరువాయి**

స్థానిక ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వైసీపీకి షాక్ తగిలింది. వైసీపీ అధినేత జగన్ సొంత గడ్డ పులివెందులకు చెందిన 20 వైసీపీ కుటుంబాలు ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ... టీడీపీ విధానాలు, కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో యువత పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎన్నికలకు కేవలం కొన్ని రోజుల సమయం మాత్రమే ఉన్నప్పటికీ, పులివెందులలోని ప్రతి వార్డులో ప్రజలు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని, మద్దతుదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలో ఉన్న గీతా కుమారి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు. కీలకమైన ఎన్నికల సమయంలో ఈ చేరికలు జరగడం నియోజకవర్గంలో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత..

-మొదటిపేజీ **తరువాయి**

అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో కుండపోత వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, రాయలసీమలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా.. కొత్త తేదీలు ఇవే!

-మొదటిపేజీ **తరువాయి**

ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు. అదేవిధంగా, నవంబర్ 5న చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

తుపాను బాధితులకు భారీ ప్యాకేజి ప్రకటించిన చంద్రబాబు..

-మొదటిపేజీ **తరువాయి**

నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు. తక్షణ సహాయం మరియు ఇళ్ల నష్టపరిహారం తుపాను కారణంగా ఇళ్లలోకి నీరు చేరిన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం. మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం. ప్రతి కుటుంబానికి కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ చక్కెర, కేజీ బంగాళదుంపలు ఉచితంగా పంపిణీ. తక్షణ ఖర్చుల కోసం ఒక్కో కుటుంబానికి రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 3000 వరకు ఆర్థిక సహాయం. తుపాను కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా. పాక్షికంగా ఇల్లు దెబ్బతింటే రూ. 10,000 ఆర్థిక సహాయం. వ్యాపారాలు, జీవనోపాధికి చేయూత చిన్న కిరాణా షాపులు, రెస్టారెంట్లు, సర్వీస్ షాపులకు రూ. 25,000. చేతివృత్తుల వారికి జీవనోపాధి నష్టానికి రూ. 25,000. "పుడు బండ్లకు రూ. 20,000. ఎంఎస్‌ఎంఈ పరిశ్రమలు (రూ. 40 లక్షల టర్నోవర్ వరకు): రూ. 50,000. పరిశ్రమలు (రూ. 40 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల టర్నోవర్): రూ. 1 లక్ష. పరిశ్రమలు (రూ. 1.5 కోట్ల టర్నోవర్ పైబడినవి): రూ. 1,50,000. దెబ్బతిన్న ద్విచక్ర వాహనానికి రూ. 3000 దెబ్బతిన్న ఆటోకు రూ. 10,000. మత్స్యకారులకు నష్టపరిహారం వలలు పాక్షికంగా దెబ్బతింటే మరమ్మతులకు రూ. 5000, రీప్లేస్‌మెంట్‌కు రూ. 10,000. మెకనైజ్డ్ కాని బోటు, వలలు పూర్తిగా దెబ్బతింటే రూ. 20,000. మెకనైజ్డ్ బోటు, వలలు పూర్తిగా దెబ్బతింటే రూ. 25,00. చేపల చెరువుల పునరుద్ధరణకు రూ. 18,000. పశు నష్టపరిహారం ఆవు/గేదె మరణిస్తే: రూ. 50,000 దూడలకు: రూ. 25,000 గొర్రె/మేక: రూ. 7,500 కోడికి రూ. 100 (ఒక లబ్ధిదారునికి గరిష్ఠంగా రూ. 10,000). పశువుల షెడ్ దెబ్బతింటే: రూ. 5,000. వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టపరిహారం (హెక్టారుకు) రూ. 75,000: తమలపాకు రూ. 35,000: అరటి, పసుపు, యమ్, మిరప, జామ, బొప్పాయి, మామిడి, కాఫీ, యాపిల్ బేర్, సపోటా, కాజు, డ్రాగన్ ఫ్రూట్. రూ. 25,000: పత్తి, వేరుశనగ, వరి, కూరగాయలు, టమాటో, పూలు, ఉల్లి, పుచ్చ, నర్సరీ, దానిమ్మ, కొత్తిమీర. రూ. 25,000: చెరకు (మొదటి పంట) రూ. 15,000: సజ్జ, మినుములు, పెసలు, మొక్కజొన్న, రాగి, కంది, నువ్వులు, సోయాబీన్, పొద్దుతిరుగుడు, పొగాకు, జనుము, కొర్ర, సామ. ఆయిల్ పామ్, కొబ్బరి: ఒక్కో చెట్టుకు రూ. 1500 యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నా మొదటి ప్రాధాన్యత ప్రాణనష్టాన్ని నివారించడం. అయినప్పటికీ ఐదుగురు మరణించడం బాధాకరం. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి" అని అన్నారు. మూడు రోజుల్లో ఎనిమిది సార్లు సమీక్షలు నిర్వహించి, టెక్నాలజీని వాడుకుని అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేయడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని తెలిపారు. తుపాను తీరం దాటిన అయిన వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించామన్నారు. రెండు, మూడు రోజుల్లో కోనసీమ, పశ్చిమ గోదావరి మినహా అన్ని జిల్లాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. రోడ్లపై పడిన చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం లేకుండా చేశామని, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని వివరించారు. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను కేంద్రానికి పంపి, కేంద్ర బృందాన్ని పంపమని కోరినట్లు తెలిపారు. రేపు, ఎల్లుండి క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, బాధితులకు భరోసా కల్పిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బాధ్యత గల ప్రభుత్వంగా ప్రజల కష్టాల్లో సర్వశక్తులు ఒడ్డి అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తుపాను ప్రభావం తగ్గే వరకు క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి

-మొదటిపేజీ **తరువాయి**

గంటకు 140 కి.మీ. వేగంతో గాలులు.. పలు జిల్లాల్లో భారీగా ఆస్తి, పంట నష్టం అర్నబ్ తీవ్ర తుపాను తీరం దాటిన నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం మొత్తం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బాపట్ల నుంచి శ్రీకాకుళం వరకు తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం మధ్యాహ్నం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని ఆదేశించారు. దముఖ్యంగా తుపాను తీరం దాటిన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది పరిసరాలు, కాకినాడ జిల్లా తీర ప్రాంతాలపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తన నియోజకవర్గమైన పిఠాపురం పరిస్థితిపై కూడా ఆరా తీశారు. ఉప్పాడ తీరంలో దెబ్బతిన్న రహదారి, కూలిపోయిన ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. "ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. సహాయక చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలి. తుపాను ప్రభావం తగ్గాక పంట నష్టం అంచనాలను అత్యంత పారదర్శకంగా నమోదు చేయాలి. చెరువుల గట్లు, వాగులు, వంకల్లో వరద ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలి" అని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

-గంటకు 140 కి.మీ. వేగంతో గాలుల బీభత్సం

ఈ సమీక్ష సందర్భంగా, అధికారులు తుపాను పరిస్థితిని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. యానాంకు దక్షిణంగా అర్ధరాత్రి 1:20 గంటలకు ప్రారంభమైన తీరం దాటే ప్రక్రియ ఉదయం వరకు కొనసాగిందని తెలిపారు. ఈ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయని, గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకాయని పేర్కొన్నారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ గాలుల విధ్వంసం అధికంగా ఉందని అధికారులు నివేదించారు. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అనేక ప్రాంతాల్లో రాకపోకలు, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయాయని వివరించారు. గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, పోలవరం ఏజెన్సీ ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నట్లు తెలిపారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 93 రహదారులు దెబ్బతినగా, 736 చెట్లు నేలకొరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. గాలుల తీవ్రత తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో రోడ్లపై కూలిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి పనులు తక్షణమే ప్రారంభించామని కలెక్టర్లు తెలిపారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉన్నారని, జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

అర్నబ్ తుపాను: రైతుల కోసం ప్రత్యేక చర్యలు..

-మొదటిపేజీ **తరువాయి**

అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో పరిహారం అందించాలని స్పష్టం కష్టకాలంలో రైతులకు ధైర్యం చెప్పడమే అధికారుల ప్రథమ కర్తవ్యం అర్నబ్ తుపాను ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంట నష్టాన్ని నివారించడమే ప్రథమ కర్తవ్యమని, ఈ కష్టకాలంలో రైతులకు పూర్తి అండగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో బుధవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన పంటల సంరక్షణ, పునరుద్ధరణ, సహాయక చర్యలపై ఈ సమావేశంలో క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ.. గ్రామస్థాయి వ్యవసాయ సహాయకుడి నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నిర్దేశించారు. "కోతకు సిద్ధంగా ఉన్న పంటలు, ఇప్పటికే కోసి కల్లాల్లో ఉంచిన ధాన్యం నిల్వలు దెబ్బతినకుండా రైతులకు తక్షణమే అవసరమైన సాంకేతిక సూచనలు, సలహాలు అందించాలి. వాతావరణం అనుకూలించిన వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, నేరుగా రైతులతో మాట్లాడి వారిలో భరోసా నింపాలి" అని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా నీట మునిగిన పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే బయటకు పంపే ఏర్పాట్లు చేయడం, పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, కచ్చితంగా జరగాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గ్రామాల వారీగా, పంటల వారీగా, రైతుల వారీగా నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. ఆ తర్వాత క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి రైతు సమస్యపై సానుకూలంగా స్పందించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావు ఇవ్వరాదని హెచ్చరించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు జిల్లా యంత్రాంగంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. "నష్టపోయిన రైతుల వివరాలను త్వరితగతిన సేకరించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో నష్టపరిహారం అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేయండి. కష్టకాలంలో రైతులకు ధైర్యాన్ని నింపడమే అధికారుల ప్రథమ కర్తవ్యం. యంత్రాంగమంతా సమష్టిగా పనిచేసి రైతులను ఆదుకోవాలి" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీ, ఉద్యానవన శాఖ కమిషనర్ శ్రీనివాసులుతో పాటు ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సెక్రటేరియట్‌కు సీఎం చంద్రబాబు.. తుపాను పరిస్థితిపై సమీక్ష






-సెక్రటేరియట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
-అర్నబ్ తుపాను పరిస్థితిపై ఆర్టీజీఎస్‌లో సమీక్ష
-కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశం
-రవాణా వ్యవస్థను తక్షణం పునరుద్ధరించాలని సూచన
-మనమిత్ర యాప్ ద్వారా ఫిర్యాదుల త్వరితగతిన పరిష్కారం
కదిలించే వార్త అక్టోబర్ 28

ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయానికి చేరుకుని, 'అర్నబ్' తుపాన్ ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. 'రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ' (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి సీసీ కెమెరాల ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులను ఆయన నేరుగా పరిశీలించారు. తుపాను గమనం, ప్రస్తుత పరిస్థితి, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల గురించి ఆర్టీజీఎస్ అధికారులు ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు. తుపాను కారణంగా పలుచోట్ల చెట్లు కూలిపోయిన నేపథ్యంలో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయా అని సీఎం ఆరా తీశారు. జాతీయ రహదారులతో పాటు ఇతర మార్గాల్లో విరిగిపడిన చెట్లను తక్షణమే తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. తుపాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి ఆర్టీజీఎస్ ద్వారా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ముఖ్యమంత్రికి తెలిపారు. అదేవిధంగా ప్రజల నుంచి 'మనమిత్ర' యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేసి, సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

కోస్తాంధ్రను వణికిస్తున్న అర్నబ్.. కూలిన చెట్లు, స్తంభాలు.. ఎక్కడ చూసినా జలవిలయం

-నర్సాపురం వద్ద తీరం దాటిన అర్నబ్ తుపాను
-ఉత్తరాంధ్ర జిల్లాల్లో రికార్డు స్థాయిలో కుండపోత వర్షాలు
-గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం
-కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలతో తీవ్ర అంతరాయం, పంటలకు నష్టం
-పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష, సహాయక చర్యలు ముమ్మరం
కదిలించే వార్త అక్టోబర్ 28

అర్నబ్ తుపాను ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరాన్ని అతలాకుతలం చేస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సమీపంలో తీరం దాటిన ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలు చిగురుటాకులా వణికిపోతున్నాయి. భారీ నుంచి అతి భారీ వర్షాలు, ప్రచండ గాలులతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపుతోంది. లోతట్టు ప్రాంతాలు జలమయమవ్వగా, రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తుపాను కారణంగా ఉత్తరాంధ్ర జిల్లాలు అక్షరాలా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. విజయనగరం జిల్లా గరివిడిలో రాష్ట్రంలోనే అత్యధికంగా 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనకాపల్లి, శృంగవరపుకోట, వేపాడ, చీపురుపల్లిలో 25 సెం.మీ., భీమునిపట్నం, ఎలమంచిలి, మెంటాడలో 24 సెం.మీ. చొప్పున వర్షం కురిసింది. విశాఖపట్నం, విజయనగరం పట్టణంలో 21-22 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయనగరం జిల్లాలో సువర్ణముఖి, గోస్తనీ, చంపావతి నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో సమీప గ్రామాలు నీట మునిగాయి. సాలూరు బస్టాండ్ పూర్తిగా నీటిలో చిక్కుకుంది. బలమైన ఈదురుగాలులకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. గోదావరి జిల్లాల్లో తుపాను బీభత్సం సృష్టించింది. నర్సాపురం వద్ద తీరం దాటే సమయంలో పెనుగాలులు వీయడంతో అనేక ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఆచంట, పెనుగొండ మండలాల్లో పలు ఇళ్లపై చెట్లు కూలాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోనసీమ, కాకినాడ, అల్లూరి జిల్లాల్లోనూ పలు రహదారులు జలమయమయ్యాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నీట మునగడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. భూపతిపాలెం, వట్టిగెడ్డ వంటి జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గుంటూరు జిల్లాలను సైతం భారీ వర్షాలు ముంచెత్తాయి. గుంటూరు నగరంలోని గుజ్జనగుండ్ల-కొరిటపాడు రహదారి మోకాళ్ల లోతు నీటిలో మునిగిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని బీఆర్ స్టేడియం చెరువును తలపించగా, ఎన్టీఆర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం, వీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ నీటిలో చిక్కుకున్నాయి. బాపట్లలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వేమూరు నియోజకవర్గంలో పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంతో సహా పలు లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నాగాయలంక వద్ద కృష్ణా నదిలో అలల ఉద్ధృతి పెరిగింది. తుపాను పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్రలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైన నేపథ్యంలో అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితి చక్కబడే వరకు సహాయక చర్యలను కొనసాగించాలని స్పష్టం చేశారు.



విరిగిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి పనులను అధికారులు ముమ్మరం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

అభివృద్ధి కొనసాగాలి– సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలి

-కూటమి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా. ఎన్నికల ప్రచారం

-సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి!

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 28

లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి సతీమణి, లింగాల మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి విజయమే లక్ష్యంగా బోనాల, అంకెవానిపల్లె గ్రామాల్లో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , లింగాల మండల టీడీపీ ఇంచార్జ్, కామనముద్రం ఎంపీటీసీ దేవిరెడ్డి సంజీవ రెడ్డి ఇంటి ఇంటి తిరిగి సరళ దేవి ని గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సహకారంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలనులిలి ప్రజలకు వివరించారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవికి మద్దతు తెలిపి, ఘనవిజయం చేకూర్చాలని ప్రజలను



అభ్యర్థిస్తూ, అభివృద్ధి కొనసాగాలి సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలి కూటమి అభ్యర్థులు గెలవాలి అంటూ ప్రచార కార్యక్రమాలు



విస్తృతంగా చేపట్టారు .ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కమల్ అమృత్ వాణి–299



శ్లోకం. అధికారः పదేనైవ న మహత్త్వస్య లక్షణమ్।
జనహితాయ యో యత్నः స నాయకత్వముచ్యతే॥

తాత్పర్యం. పదవి లభించడం వల్ల మాత్రమే ఎవరూ గొప్ప నాయకులు కాలేరు. ఆ పదవిని ప్రజల ప్రయోజనానికి ఉపయోగించినప్పుడే దానికి విలువ పెరుగుతుంది. నాయకత్వం అంటే ఆదేశాలు ఇవ్వడం మాత్రమే కాదు; సమస్యలను వినడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం కూడా. తన ఆధీనంలో ఉన్నవారి ప్రతిభను గుర్తించి వారికి ఎదిగే అవకాశాలు కల్పించడం మంచి నాయకుడి లక్షణం.అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా సామూహిక అభివృద్ధికి వినియోగించాలి.పదవి శాశ్వతం కాకపోయినా,న్యాయంగా చేసిన పనులు ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోతాయి.ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురాగలిగినప్పుడే నాయకత్వం తన నిజమైన అర్థాన్ని పొందుతుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

పులివెందులలో తెలుగుదేశం పార్టీ చేతగాని,దౌర్జన్య రాజకీయాలకు

-పులివెందుల టీడీపీ నాయకులకు సినిమా చూపించి తలమేస్తాం

-ఎవరినీ వదిలిపెట్టం,.చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తాము

-వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తల ఆస్తుల ధ్వంసంపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28

పులివెందుల నియోజకవర్గంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ చేతగాని,దౌర్జన్య రాజకీయాలకు పాల్పడుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ప్రత్యర్థుల ఆస్తులను లక్ష్యంగా చేసుకుని దహనం చేయడం,నామినేషన్లను అడ్డుకోవడం వంటి చీప్ పాలిటిక్స్‌కు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు.?నామినేషన్లు వేయకుండా పోలీసులతో అడ్డంకులు,కాల్పులు ?ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తే పోలీసులను అడ్డుపెట్టుకుని నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని అవినాష్ రెడ్డి ఆరోపించారు.నామినేషన్లు వేయాలని చూస్తే ఏకంగా 307,324,506 r/w 34 ఐపీసీ–47లతో తమపై కాల్పులు జరిపే పరిస్థితికి దిగజారారని విమర్శించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ప్రచారం చేసుకుని,ప్రజల మద్దతు కూడగట్టుకుని ఎన్నికల్లో గెలవాల్సిన టీడీపీ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.?గడిచిన 10 రోజులుగా వైఎస్సార్సీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని క్రమపద్ధతిలో ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతున్నారని అవినాష్ రెడ్డి వివరాలను వెల్లడించారు.?ముందుగా సునీతక్క అనే మహిళా కార్యకర్తకు సంబంధించిన షాపును కాల్చివేశారని ?అదే షాపు సమీపంలో హరిబాబు అనే కార్యకర్తకు చెందిన రెండు బైకులను తగులబెట్టారన్నారు.?33 వ వార్డు కు పోటీ చేస్తున్న తుగుట్ల మధుసూధన్ రెడ్డి పై పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి భర్త నిరంజన్ రెడ్డికి చెందిన పెద్ద ట్రక్కును,అలాగే ఆయన ఇంటి పక్కనే ఉన్న వారి మినీ ట్రక్కును తగులబెట్టారని ?తాజాగా సీనియర్ కార్యకర్త,ముఖ్య నాయకుడు నాగరాజుకు చెందిన శఖఎ 500 కారును సైతం నిప్పు పెట్టి పూర్తిగా దగ్ధం చేశారన్నారు.?ఈ విధ్వంసాల వెనుక టీడీపీ కీలక నేతలు ఉన్నారని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో విజయ్,కిరికిరి బాషా,శీను వంటి వ్యక్తులు దాడులకు పాల్పడుతుంటే,వారి వెనుక ఉండి నడిపిస్తున్నది బీటెక్ రవి,నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్లేనని ఆయన ప్రత్యక్షంగా ఆరోపించారు.వారి అండ చూసుకునే ఈ విధ్వంసకర



రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ విధమైన నీచ రాజకీయాలతో కార్యకర్తలను,ప్రజలను తాత్కాలికంగా భయపెట్టవచ్చని అనుకుంటే అది వారి భ్రమేనని, సమయం వచ్చినప్పుడు పులివెందుల ప్రజలు టీడీపీ నాయకులకు సినిమా చూపించి నియోజకవర్గం నుంచి తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు.ఈ అరాచకాలకు పాల్పడిన వారినీ,చేయించిన వారినీ ఎవరినీ వదిలిపెట్టబోమని,చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని ఆయన గట్టి హెచ్చరిక జారీ చేశారు.

వైకాపా కార్యకర్త వాహనానికి దుండగులు నిప్పు



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28

పులివెందుల పట్టణంలో ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది.ప్రత్యర్థుల దాడులు, విధ్వంసాలతో నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నగరిగుట్ట ప్రాంతానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగరాజుకు చెందిన శఖఎ 500 కారుకు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు.ఈ ఘటనలో వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారనే కక్షతోనే టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని బాధితుడు నాగరాజు ఆరోపించారు.

పార్టీ జెండా వీడలేదు.. పదవి మాత్రం దక్కలేదు!

-షబ్బీర్ దాదా రాజకీయ ప్రస్థానంలో మరో నిరీక్షణ.. కూటమి ధర్మం కోసం అభ్యర్థిత్వం త్యాగం

వేంపల్లె అక్టోబర్ 28 (కదిలించే వార్త):

రాజకీయాల్లో కొందరు పదవుల కోసం పార్టీలు మారుతారు. మరికొందరు పదవులు దక్కకపోయినా నమ్ముకున్న పార్టీని వీడకుండా, అదే జెండా కింద కొనసాగుతారు. అలాంటి నాయకుల్లో వేంపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ షబ్బీర్ అలియాస్ షబ్బీర్ దాదా ఒకరు. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ కోసం పనిచేస్తూ, ఎన్నో రాజకీయ పరిణామాలను ఎదుర్కొన్న ఆయనకు ప్రజాప్రతినిధిగా సేవ చేసే అవకాశం మాత్రం ఇంకా అందని ద్రాక్షగానే మిగిలింది.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన షబ్బీర్ దాదా, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీకి సేవలందించారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించడంతోపాటు, ఐదేళ్లపాటు మండల కన్వీనర్‌గా పనిచేశారు. పార్టీ బలోపేతానికి తన పంతు కృషి చేశారు.రాజకీయాల్లో అనేక మార్పులు చోటుచేసుకున్నా, నాయకులు పార్టీలు మారినా ఆయన మాత్రం టీడీపీని వీడలేదు. సతీష్ రెడ్డి తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలోనూ ఆయన వెంట వెళ్లకుండా టీడీపీలోనే కొనసాగారు. పదవుల కోసం కాకుండా పార్టీ పట్ల తనకున్న నిబద్ధతతో పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు.ప్రజాక్షేత్రంలో పోటీ చేసి ప్రజాప్రతినిధిగా గెలవాలన్నది షబ్బీర్ దాదా చిరకాల ఆకాంక్ష. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అవకాశం ఈసారి వేంపల్లి జడ్పీటీసీ ఎన్నికల రూపంలో వచ్చినట్టే వచ్చి చేజారిపోయింది.టీడీపీ అధిష్ఠానం నిర్ణయంతో తన భార్య గౌసియా బేగంను జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దింపి నామినేషన్ దాఖలు చేయించారు. అయితే, కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ తరపున మహిళా అభ్యర్థి పోటీలో నిలవడంతో పొత్తు ధర్మానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో తన భార్య అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది.ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన నాయకుడికి ప్రజాప్రతినిధిగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వచ్చినా, చివరకు కూటమి ప్రయోజనాల కోసం ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి రావడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో నిరీక్షణకు కారణమైంది.తన సమకాలీనులు, రాజకీయ మిత్రులు వివిధ పార్టీల్లో పదవులు పొందుతూ ముందుకు సాగుతున్నా, షబ్బీర్ దాదా మాత్రం ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. అయినప్పటికీ పదవి దక్కలేదని పార్టీకి దూరం కావడం లేదా అసంతృప్తితో వెనక్కి తగ్గడం కాకుండా, కూటమి ధర్మాన్ని గౌరవిస్తూ ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు సహకరిస్తాననే వైఖరిని ప్రకటించడం ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.వ్యక్తిగత రాజకీయ ఆకాంక్షలను పక్కనపెట్టి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండటం, కూటమి ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆయన మనోధైర్యాన్ని చాటుతోందని సన్నిహితులు అభిప్రాయపడుతున్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి జెండాను మోస్తూ, కష్టకాలంలోనూ పార్టీని వీడకుండా వనిచేసిన నాయకుడికి ప్రజాప్రతినిధిగా సేవ చేసే అవకాశం ఎప్పుడు దక్కుతుంది? పార్టీ కోసం చేసిన సేవలకు తగిన గుర్తింపు భవిష్యత్తులోనైనా లభిస్తుందా? అన్న ప్రశ్నలు ఆయన అభిమానుల్లో



చర్చనీయాంశంగా మారాయి.రాజకీయాల్లో కష్టంతోపాటు సమయం, పరిస్థితులు కూడా కీలక పాత్ర పోషిస్తాయని షబ్బీర్ దాదా రాజకీయ ప్రస్థానం మరోసారి గుర్తుచేస్తోంది. పదవి రాకపోయినా పార్టీని వీడని ఆయనకు భవిష్యత్తులో తగిన అవకాశం దక్కుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్త

-కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

-అజ్జగుట్టు రవితేజ రెడ్డిలి





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28

పులివెందుల మండల పరిధిలో చంద్రగిరి హరిజనవాడ, గుండువారిపల్లి, యర్రబల్లె గ్రామాల్లో పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ. కొత్తపల్లె మాజీ సర్పంచ్ గంగాధర్ యాదవ్ సతీమణి, కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ కి మద్దతుగా నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి , పులివెందుల నియోజకవర్గ వరిశీలకుడు సామకోటి ఆదినారాయణ పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్ మోహన్ రెడ్డి , ఈ. కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ్ రెడ్డి , పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న కూటమి అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ కి ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

చైతన్య హైస్కూల్ విద్యార్థులకు శ్రీరామ్ ఫైనాన్స్ స్కాలర్‌షిప్‌లు

-ఐదుగురు విద్యార్థులకు ఏడాదికి రూ.4 వేల చొప్పున ఆర్థిక ప్రోత్సాహం

వేంపల్లె అక్టోబర్ 28 (కదిలించే వార్త):

విద్యార్థుల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అందిస్తున్న 2026--27 విద్యా సంవత్సరపు స్కాలర్‌షిప్ పథకానికి వేంపల్లిలోని చైతన్య హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ, ఎంపికైన విద్యార్థులను అభినందించింది.ఈ పథకం ద్వారా 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన విద్యార్థులకు ఏడాదికి రూ.4,000 చొప్పున స్కాలర్‌షిప్ అందజేస్తారు. ముఖ్యంగా రవాణా రంగంలో పనిచేస్తూ, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారి పిల్లలకు విద్యలో ఆర్థిక ప్రోత్సాహం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.ఈ సందర్భంగా శ్రీరామ్ ఫైనాన్స్ సీనియర్ బిజినెస్ మేనేజర్ హుస్సేన్ దూదేకుల మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, మంచి భవిష్యత్తును



నిర్మించుకోవడానికి ఇటువంటి స్కాలర్‌షిప్ పథకాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ వారి చదువుకు ఆర్థికంగా తోడ్పడే కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఐదుగురు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించండి

-రెండవ వార్డులో తెలుగుదేశం పార్టీ నేతల ప్రచారం

పులివెందుల కదిలింది వార్త అక్టోబర్ 28

పులివెందుల మున్సిపాలిటీ పోరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించి అభివృద్ధి ఫలాలను అందుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు ఇంటింటా ప్రచారంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా బుధవారం పట్టణ పరిధిలోని రెండో వార్డులో తూగుట్ల సంధ్య, వాడు ఇంచార్జ్ మల్లికార్జున రెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థి కవిత తదితరుల ఆధ్వర్యంలో పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని కావున కౌన్సిలర్ అభ్యర్థిగా కవిత మరియు చైర్పర్సన్ అభ్యర్థిగా తూగుట్ల గీతా కుమారికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపనేతలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



గాయపడిన పవన్ కుమార్‌ను వైయస్ జగన్ పరామర్శ

-పార్టీ అండగా అన్ని విధాల అండగా ఉంటుంది

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28:

పోలీసుల రబ్బర్ బుల్లెట్ తూటా తగిలి గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గండికోట పవన్ కుమార్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. పులివెందుల పట్టణానికి చెందిన గండికోట నాగభూషణం కుమారుడు పవన్ కుమార్,ఈ నెల 17న నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాల్లో పోలీసుల కాల్పులకు గురయ్యారు.ఆ సమయంలో కాలికి రబ్బర్ బుల్లెట్ బలంగా తగలడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రస్తుతం పులివెందుల పర్యటనలో ఉన్న వైయస్ జగన్‌ను బాధితుడు పవన్ కుమార్ స్వయంగా కలిసి,ఆ రోజు జరిగిన ఘటనను వివరించారు.పవన్ ఆరోగ్య పరిస్థితిని,గాయం నయమవుతున్న తీరును జగన్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని,ధైర్యంగా ఉండాలని పవన్ కుమార్‌కు ఆయన ధైర్యం చెప్పారు. పార్టీ శ్రేణులు,నాయకత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా స్పష్టమైన హామీ ఇచ్చారు.



నామినేషన్ల రిగ్గింగ్ తెలుగుదేశం పార్టీ ఘనత

-న్యాయపరమైన ఎన్నికల నిర్వహణ జరగాలి

-వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని నామినేషన్ రిగ్గింగ్ ప్రక్రియకు తెలుగుదేశం పార్టీ తెర లేపిందని, న్యాయపరమైన ఎన్నికల నిర్వహణకు వ్యవస్థలు వనిచేయాలని పులివెందుల వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని పులివెందుల పట్టణ వరిధిలో చోటుచేసుకుంటున్నటువంటి సంఘటనలపై మీడియా ద్వారా ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ గతంలో ఎన్నడూ చూడని అరాచకపు పరిస్థితులను పులివెందులలో నేడు చూస్తున్నామని, పులివెందులలో కూటమి ప్రభుత్వ పెద్దలు పోలీసు వ్యవస్థ ద్వారా ప్రజాస్వామ్య హక్కులను భంగపరిచే విధంగా నామినేషన్ ప్రక్రియనే రిగ్గింగ్ చేస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన మొదటిరోజు 20 వార్డులకు మరియు చైర్మన్ అభ్యర్థిత్వానికి నామినేషన్ వేయడం జరిగిందని అనంతరం జరిగిన సంఘటనలో పోలీసుల వక్షపాత వైఖరి కారణంగా రెండు రోజులపాటు నామినేషన్లను వేసేందుకు అవకాశం అందించలేదని ఇటువంటి పరిణామాలు సరికాదని, వైకాపా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను మరియు సానుభూతిపరులను టార్గెట్ చేస్తూ ఆస్తుల ధ్వంసం కార్యక్రమాలకు భయభ్రాంతులను చేశారని ఏది ఏమైనప్పటికీ పులివెందుల ప్రజలు తమ వైపే ఉన్నారని తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో అనేక హోదాలలో పులివెందుల ప్రజలకు సేవలు అందించానని, పులివెందులలో జగన్మోహన్ రెడ్డి పర్యటన కార్యకర్తలకు భరోసా కల్పించడంలో ఎంతగానో దోహదపడిందని తెలియజేశారు.

.ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా టీడీపీలోకి భారీ చేరికలు

-వైసీపీ నుండి టిడిపిలోకి 30 కుటుంబాలు చేరికలు

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28





పా పులివెందుల మున్సిపాలిటిలోని నగరిగుట్టకు చెందిన కావేటి కొండప్ప, శ్రీనివాసులు, ఎన్ పెంచలయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు రాష్ట్ర హజ్ ఉర్దు అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన బీటెక్ రవి. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పులివెందుల అభివృద్ధి కోసం కలిసి వనిచేద్దాం అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు నగరిగుట్ట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నందిపల్లి నందీశ్వర ఆలయంలో నేడు సంకటహర చతుర్థి పూజలు

-సాయంత్రం 5.30 గంటలకు అభిషేకం, ప్రత్యేక పూజలు

వేంపల్లె అక్టోబర్ 28 (కదిలించే వార్త):



వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వర ఆలయంలో సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం (అక్టోబర్ 29) శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.గురువారం సాయంత్రం 5.30 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు తమ గోత్రనామాలను నమోదు చేసుకుని పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు తమ శక్తి, అభీష్టం మేరకు పాలు, కొబ్బరికాయలు, తాంబూలాలు సమర్పించి పూజల్లో భాగస్వాములు కావచ్చని వెల్లడించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి నందివల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఈ రోజు అలంకారం

చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గవర్నమెంట్ విప్ మరియు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చెంగల్ రెడ్డి. భాస్కర్ రెడ్డి

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 28 అక్టోబర్



గంగాధర్ నెల్లూరు నియోజవర్గం వెదురు కుప్పం మండలం పచ్చికావలం పంచాయితీ కోనంగిపల్లి గ్రామంలో జడ్పిటిసి అభ్యర్థిని సువ్వాల జ్యోతి మునిరాజారెడ్డి మరియు ఎంపీటీసీ అభ్యర్థి మునిరత్నం రెడ్డి కరపత్రాలు ఇస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోనేరు చంగల్రాయిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్ రెడ్డి, జయరాం రెడ్డి, బూత్ కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు మునిరాజా రెడ్డి, హేమశేఖర్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు చిట్టెమ్మ, యువ నాయకుడు నవీన్, యూనిట్ ఇంచార్జ్ తిరుమలరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులం బాయ్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28



పులివెందుల బెస్తవారిపల్లి నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పులివెందుల బాయ్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యార్థులు సెలెక్ట్ కావడం చాలా సంతోషం దీనికి కళాశాల ప్రిన్సిపాల్ సి.నరసింహులు మరియు వైస్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. సోమవారం మరియు మంగళవారం జరిగిన వంటి ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ కడప జిల్లాలో మునిసిపల్ స్టేడియం జరిగిన వంటి ఖో ఖో , కబడ్డీ పోటీలలో ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ కావడం జరిగిందని, ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఖో ఖో లో ఐదు మంది విద్యార్థులు వెంకటకృష్ణ, సునీల్, అభిచరణ్, మాధవ్, మహేష్ రాష్ట్రస్థాయికి సెలెక్టర్ కావడం జరిగింది. ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఖో ఖో లో నలుగురు విద్యార్థులు సాయి కృష్ణ, హేమంత్, హర్షవర్ధన్, సజీవరాజ్ రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. ఎస్ జి ఎఫ్ అండర్ 17 కబడ్డీ పోటీలలో మనోజ్ , హర్షవర్ధన్, అనుదీప్, నరేంద్ర రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. ఎస్ జి ఎఫ్ అండర్ 14 కబడ్డీ పోటీలలో శ్రుతి కీర్తన్ రాష్ట్రస్థాయికి సెలెక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా, పిడి బి.రామిరెడ్డి. మరియు పిటి డి.సురేంద్ర మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ప్రజా ఆమోదంతో జడ్పీటీసీ విజయం సాధిస్తాం!

-మోపూరి బైరేశ్వర స్వామికి పూజలు.. టీడీపీ ప్రచారం

వేముల కదిలించే వార్త అక్టోబర్ 28





వేముల మండలం ప్రజల ఆదరణ, ఆశీస్సులతో జడ్పీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వేముల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి దేవి ఎన్నికల ప్రచారాన్ని బుధవారం మోపూరి బైరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. చాగలేరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బొగ్గుల భాస్కర్ రెడ్డి సతీమణి అయిన విజయలక్ష్మి దేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ నేతలు పేర్ల పార్థసారథి రెడ్డి, మబ్బుచింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టిబోయిన బ్రహ్మయ్య, పేర్ల శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-నాలుగు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

ప్రత్యేక పూజల అనంతరం నల్లచెరువుపల్లి, నారేపల్లి, కొండ్రెడ్డిపల్లె, పెండ్లూరు గ్రామాల్లో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి దేవికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వేముల మండల క్లస్టర్ కో-కన్వీనర్ కూనపురి శివరామ్, కొండ్రెడ్డిపల్లె విజయభాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, నారేపల్లి రమణారెడ్డి, నల్లచెరువుపల్లి రెడ్డి, యేసు, వెంకటేశు, బాల వుల్లారెడ్డి, ధనేశ్వర్ రెడ్డి, పెండ్లూరు చంద్రవర్ధన్ రెడ్డి, నాగభూషణం రెడ్డి, పెర్నపాడు చిన్న అంకిరెడ్డి, గూడూరు రవిశంకర్ రెడ్డి, రాగిపిండి సుధాకర్ రెడ్డి,చాగలేరు రామచంద్ర, చంటి,దుగ్గన్నగారిపల్లె నాగభూషణం రెడ్డి, గుండ్లపల్లె గంగిరెడ్డి, కొత్తపల్లె రమణారెడ్డి, గొండిపల్లె నాగభూషణం రెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొనడంతో ఆయా గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.

"నూతన ఉత్పత్తుల అభివృద్ధి ప్రక్రియ" అంశంపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమంలి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28



పులివెందులలోని ఆహార సాంకేతిక కళాశాలలో విద్యార్థులకు ఆహార రంగంలో నూతన ఉత్పత్తుల అభివృద్ధి ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు "నూతన ఉత్పత్తుల అభివృద్ధి ప్రక్రియ" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమాన్ని 28 అక్టోబరు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ ఎన్. చెన్నకేశవరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వినియోగదారుల అభిరుచులు, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య అవసరాలు, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా నూతన ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ఆహార పరిశ్రమలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. నూతన ఆహార ఉత్పత్తుల అభివృద్ధిలో ఆహార భద్రత, పోషక విలువలు, నాణ్యతా ప్రమాణాలు, ఉత్పత్తి వ్యయం, ప్యాకేజింగ్ సాంకేతికతలు మరియు వినియోగదారుల ఆమోదం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా ఆహార సాంకేతిక విద్యార్థులు వినూత్న ఆలోచనలతో విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ద్వారా పేటెంట్ కు అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. మరియు ఆహార పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలను పొందడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా సృష్టించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎమ్. మాధవ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలో వినియోగించుకునేందుకు ఇటువంటి గెస్ట్ లెక్చర్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ఆహార పరిశ్రమలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలు మరియు నూతన ఉత్పత్తుల అభివృద్ధిపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నూతన ఆహార ఉత్పత్తుల అభివృద్ధి, మార్కెట్ అవకాశాలు మరియు పరిశ్రమల అవసరాలకు సంబంధించిన పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల అధ్యాపకులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ విమల బీరా, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రదీప్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘనవిజయానికి కృషి చేయాలి: తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి , యువనేత పులివర్తి వినీల్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 28 అక్టోబర్





తిరుపతి రూరల్ మండల నాయకులతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గడవగడపకూ తీసుకెళ్లాలని పిలుపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుపతి రూరల్ మండలంలోని అన్ని ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల ఘనవిజయానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు సైనికుల్లా వనిచేయాలని తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండల వరిధిలో జరగనున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ప్రచార వ్యూహ రచనలో భాగంగా మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గ చంద్రగిరి నియోజకవర్గ యువనేత పులివర్తి వినీల్ ముఖ్య అతిథులుగా హాజరై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మండలంలోని ఆయా పంచాయతీల వారీగా ఎన్నికల ప్రచార సరళి, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు ఈ కార్యక్రమంలో తిరువతి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ అభ్యర్థులు సీనియర్ నాయకులు,పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి ఊట్ల విష్ణు ప్రియ తరపున విస్తృత ప్రచారం.. అడుగడుగునా నీరాజనాలు

-అభివృద్ధికి ఓటేయండి.. 50వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

-తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 28 అక్టోబర్





తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 50వ డివిజన్ ఎన్నికల ప్రచారం ఊవందుకుంది. కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీమతి ఊట్ల విష్ణు ప్రియ గారి, మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ గారి గెలుపును కాంక్షిస్తూ తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి డివిజన్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. నేరుగా ఓటర్ల గడప తడుతూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ దివాకర్ రెడ్డి గారు సాగించిన పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. డివిజన్ పరిధిలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో కూటమి శ్రేణులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని జై తెలుగుదేశం జై కూటమి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఊట్ల విజయకుమార్ పుష్పవతి యాదవ్ కూటమి నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లుగా టీడీపీలో ఉన్న కుటుంబం వైఎస్సార్‌సీపీలో చేరిక

-వైకాపా విజయానికి మొదటి అడుగులి

వేముల కదిలించే వార్త అక్టోబర్ 28:



వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి నాగేళ్ల సత్య ప్రభావతమ్మ విజయమే లక్ష్యంగా వేముల మండలం చాగలేరు, గుండ్లపల్లె, దుగ్గన్నగారిపల్లి, అమ్మాయిగారిపల్లి, గొల్లల గూడూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. చాగలేరు గ్రామంలో దాదాపు 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న దుగ్గన్నగారిపల్లి సుబ్బన్న కుమారుడు పక్కిరయ్య కుటుంబం బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరింది. వైకాపా నాయకులు చెల్లుబోయిన రెడ్డయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ఇల్లూరు శ్రీనివాసరెడ్డి సమక్షంలో జడ్పీటీసీ అభ్యర్థి నాగేళ్ల సత్య ప్రభావతమ్మ, కుమారులు పవన్ విశ్వేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలు వక్కిరయ్యకు పార్టీ కండువా కప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు వైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి సతీమణి, వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి నాగేళ్ల సత్య ప్రభావతమ్మ, చాగలేరు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, చెల్లుబోయిన రెడ్డయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అర్జున్, పులివెందుల నియోజకవర్గ వైకాపా దివ్యాంగుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర్ తో కలిసి శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్నారు. శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్న అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి వేముల మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య ప్రభావతమ్మతో పాటు ముఖ్య నాయకులు చల్లా వెంకటనారాయణ, నాగేళ్ల మహేశ్వర్ రెడ్డి, ఈనీ మహేశ్వర్ రెడ్డి, పేర్ల రామసుబ్బారెడ్డి, వి.కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ చందా మల్ రెడ్డి, రాజుల వేమనారాయణ రెడ్డి, బ్రహ్మం రెడ్డి, గుండ్లపల్లె సాంబశివరెడ్డి, అమ్మయ్యగారి పల్లె రాఘవరెడ్డి, కంబాటి హరిబాబు, సాకే నాగప్ప, గాలి శ్రీనివాసులు, మున్నీరు, సోషల్ మీడియా కో-కన్వీనర్ సాహిల్, మూస్కిన్ వల్లి, వైకాపా మండల ఉపాధ్యక్షులు నారుబోయిన గంగాధర్ యాదవ్, బొజ్జ శివశంకర్ రెడ్డి, పోరెడ్డి సుబ్బారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వం ద్వారా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో స్థానిక వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

16వ వార్డులో సౌజన్యకు ప్రజల మద్దతు.. ఇంటింటా ప్రచారం







-బీరువా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

కదిలించే వార్త -- ధర్మవరం, అక్టోబర్ 28:

ధర్మవరం పట్టణంలోని 16వ వార్డులో స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి సౌజన్య ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రజలను, ఓటర్లను నేరుగా కలుస్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారంలో భాగంగా స్థానికులను కలుసుకుంటూ వార్డులోని సమస్యలను తెలుసు కుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిం చేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. వార్డు అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ, 16వ వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి, బీరువా గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

అర్నబ్ తుఫాన్ బాధితులకు సహాయక చర్యలు







కదిలించే వార్త :- రణస్థలం అక్టోబర్ - 28,

అర్నబ్ తుఫాను ప్రభావంతో రణస్థలం మండలంలోని వలు గ్రామాల్లో భారీ వర్షాలు కురవడంతో బాధితులను పునరావాసు కేంద్రాలకు తరలించి స్థానిక రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు అప్రమత్తమై క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరిన ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, రహదారులపై వరద నీరు ప్రవహించే ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేవట్టారు. గోసాం గ్రామంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో మూడు కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించారు. మెంటాడ గ్రామంలో 13 కుటుంబాలు, గొల్లపేట గ్రామంలో 10 కుటుంబాలు, లోచర్లపాలెం గ్రామంలో సుమారు 24 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజన సదుపాయాలు కల్పించారు. జె.ఆర్.పురం గ్రామంలోని వెంకటేశ్వర కాలనీలోకి చేరిన వరద నీటిని జేసీబీల సహాయంతో తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టారు. దేవునిపాలవలస, సంచాం పరిధిలోని చిట్టివలస గెడ్డ వరద నీరు రహదారిపై ప్రవహిస్తుండటంతో, వాహనదారులు మరియు ప్రజలు ప్రమాదానికి గురికాకుండా రహదారిపై స్టాపర్లు ఏర్పాటు చేసి రెవెన్యూ, పోలీసు సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. బంటుపల్లి గ్రామ సమీపంలో తోటవల్లి కాలువకు గండి పడటంతో నీరు వ్యవసాయ పొలాల్లోకి ప్రవహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా అక్కడ స్టావర్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేశారు. సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బందికి సమాచారం అందించి మరమ్మతు చర్యలు చేవట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం సహాయ కలెక్టర్ హరియోం పాండ్యా ఐఎఎస్, శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ కె సాయి ప్రత్యూష, ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, పునరావాస కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు మరియు ఇతర శాఖల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రణస్థలం తహసీల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది చేపడుతున్న సహాయక చర్యలపై స్థానికంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, నివారణ చర్యలు–పోలీస్ అధికారులతో సమీక్షా

-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

-ప్రజలు భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

-ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

-జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్.

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28

పులివెందుల: రానున్న మునిసిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. పోలీస్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పులివెందుల సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల బందోబస్తు ప్రణాళిక, సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణ, ముందస్తు నివారణ చర్యలు, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిరంతర గస్తీ, పుట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. సమావేశంలో పులివెందుల డి.ఎస్పీ మురళి నాయక్ , స్పెషల్ బ్రాంచ్ సి.ఐ నాగ భూషణ్, పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు, రూరల్ సి.ఐ శాంతిలాల్, ట్రాఫిక్ సి.ఐ ప్రసాద్ రావు, ఆర్కే వ్యాలీ సి.ఐ శంకర్ రెడ్డి, వేంపల్లి సి.ఐ నరసింహులు, సబ్ డివిజన్ లోని ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.





తెలుగుదేశం పార్టీలోకి యువత భారీ చేరికలు

-యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28

పులివెందుల పట్టణంలో తెలుగుదేశం పార్టీలోకి యువత చేరికలు కొనసాగుతున్నాయి. చంటి ఆధ్వర్యంలో శ్రీరామ హాల్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్నేహ బృందానికి చెందిన వలువురు యువకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు టీడీపీ నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బీటెక్ రవి మీడియాతో మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపాలిటీలో ఇప్పటికే 20 వార్డులను టీడీపీ కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుందని పేర్కొన్నారు. మిగిలిన 20 వార్డుల్లోనూ ప్రజలు టీడీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.గత 20 సంవత్సరాలుగా ప్రజలు ఒకే పార్టీ పాలనను చూశారని, ఇప్పుడు టీడీపీ అభ్యర్థులను గెలిపించి తమ ప్రభుత్వం చేవట్టే అభివృద్ధిని కూడా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలో పూర్తి మెజారిటీ సాధిస్తే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి...

-వైయస్సార్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి మోపురి సావిత్రి...

పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 28

పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి మోపురి సావిత్రి, గోపాల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నవంబర్ 5న జరిగే జెడ్పీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.ముందుగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మహిళలకు తిలకం దిద్ది, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మహిళలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరాలన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.నల్లపురెడ్డిపల్లె గ్రామంలోని సుంకులమ్మపేటతో పాటు ఎర్రబల్లె గ్రామంలోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, రామ మల్లేశ్వర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ సుబ్బారెడ్డి, పాపయ్య యాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, రజాక్, రఫీ, మస్తాన్, ఉమామహేశ్వర్‌రెడ్డి, డిష్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వీరనారాయణమ్మ, ఉమారెడ్డి, గంగిరెడ్డి, గోపాల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదరణతో చైర్మన్ పీఠం వైఎస్సార్‌సీపీదే

-వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28:

పులివెందుల మున్సిపల్ ఎన్నికల సమరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది.వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలుస్తున్నారు.దోబీ ఘాట్ సమీప ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని,ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మేమే వచ్చి మీకు ఓటు వేస్తాం అని భరోసా ఇస్తున్నారని ప్రమీలమ్మ తెలిపారు.?గతంలో తాము చేసిన అభివృద్ధి,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండటమే తమకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.?స్థానిక ప్రజలు ఏ సమస్య వచ్చినా వైఎస్ మనోహర్ రెడ్డి గారి వద్దకు వస్తే సానుకూలంగా స్పందించి పరిష్కరించేవారని గుర్తుచేశారు.?తాగునీటి సరఫరా,డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించిన చరిత్ర వైఎస్సార్‌సీపీకి ఉందని వివరించారు.?నామినేషన్ల సమయంలో పలు రకాల ఇబ్బందులు ఎదురైనప్పటికీ ప్రజల మద్దతు తమకే ఉందని స్పష్టం చేశారు.?ఎన్నికల్లో ఎన్ని కుతంత్రాలు, ఇబ్బందులు సృష్టించినా ప్రజల ఆశీస్సులతో పులివెందుల మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

పులివెందులలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం పులివెందుల లోని జేఎన్‌టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం మరియు స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ మండలాల పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సుల రక్షణకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని, స్ట్రాంగ్ రూముల భద్రత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజనల్ అధికారి చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ తనూజ, డి.ఎస్.పి మురళి నాయక్ మరియు ఇతర ఎన్నికల సిబ్బంది రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్రిపల్లి గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ముగింపు సమావేశం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28



పులివెందుల, అక్టోబర్ 28, 2026:ఐపులివెందుల వ్యవసాయ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా పులివెందుల మండలంలోని ఎర్రిపల్లి గ్రామంలో నేషనల్ జాతీయ సేవా పథకం ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. బి. సహదేవ రెడ్డి మరియు డా. ఎం. రవి బాబు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు గ్రామీణ ప్రజలతో మమేకమై, గ్రామ అభివృద్ధి, వరితుభ్రత, ఆరోగ్యం, వ్యవసాయం మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలలో భాగంగా గత కొన్ని రోజులుగా నిర్వహించిన స్వచ్ఛ భారత్ అవగాహన ర్యాలీ, రైతు సదస్సు, వైద్య శిబిరం తదితర కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించిన విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు. విద్యార్థులు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డా. సి. ప్రత్యూష, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. ఎం. ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. జి. నారాయణస్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఎన్ఎస్ఎస్ శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఎర్రిపల్లి గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు మరియు విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా విద్యార్థులు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించాలని కోరారు. ఈ ముగింపు సమావేశంలో పులివెందుల వ్యవసాయ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు మరియు ఎర్రిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మా సంయమనం బలహీనత కాదు.. జగన్ గుర్తుపెట్టుకో

-కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్రాభివృద్ధిపైనే పూర్తి దృష్టి

-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

అమరావతి పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28



గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో తెలుగుదేశం పార్టీ శ్రేణులపై జరిగిన అరాచకాలు,దాడులు,వేధింపులను ఎవరూ మరచిపోలేదని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తమ నాయకులు,కార్యకర్తలపై జరిగిన వేధింపులు,మారణకాండను చూసి ప్రతీ ఒక్క కార్యకర్తలో ప్రతీకారం తీర్చుకోవాలనే భావన ఉన్నప్పటికీ, చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులంతా సంయమనం పాటిస్తున్నారని స్పష్టం చేశారు.తమ సంయమనాన్ని బలహీనతగా భావించవద్దని జగన్‌ను హెచ్చరించారు.గతంలోతుపాకులు,బాంబులతో పోలింగ్ కేంద్రాలపై దాడులు చేసిన చరిత్ర వైఎస్సార్ కుటుంబానిదని,అలాంటి వారు ఈరోజు శాంతి ప్రవచనాలు పలుకుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారని మండిపడ్డారు. కడప జిల్లాలోని వేంపల్లె,పులివెందుల, తదితర ప్రాంతాల్లో జరిగిన దాడులను,గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ఎంపీగా పోటీ చేసిన సమయంలో ముద్దనూరు మండలం పెనికలపాడులో పోలింగ్ బాక్సుల్లో నీళ్ళు పోయించి రీపోలింగ్‌కు కారణమైన ఘటనలను ఈ సందర్భంగా భూమిరెడ్డి గుర్తుచేశారు.?ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపైనే పూర్తి దృష్టి సారించిందని,తమ అభివృద్ధిని ఒక ప్రజాభిప్రాయంగా భావించి ప్రజల అభీష్టానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

64వ డివిజన్ ఎన్డీఏ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి అన్నా మల్లీశ్వరి గారి తరపున విస్తృత ప్రచారం నిర్వహించిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి





తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 28 అక్టోబర్

స్థానిక 64వ డివిజన్ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి అన్నా మల్లీశ్వరి గారి, మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ గారి గెలుపును కాంక్షిస్తూ తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి డివిజన్‌లో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ?ప్రతి గడపకూ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 64వ డివిజన్ సమగ్ర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. డివిజన్‌లోని ప్రతి సమస్యను వరిష్కరించి, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా మల్లీశ్వరి గారికి, మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ గారికి ప్రజలందరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ ప్రచార ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని "జై తెలుగుదేశం.. జై ఎన్డీఏ" నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి అన్న అనిత యాదవ్,ఎన్డీఏ కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పులివెందుల టిడిపి పట్టణ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్ రెడ్డి నియామకం

-అభినందనలు తెలిపిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28



పులివెందుల టిడిపి పట్టణ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్ రెడ్డిని నియామకం చేసినట్లు బుధవారం పులివెందుల పట్టణ పరిధిలో పూలంగళ్ళ సర్కిల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో బీటెక్ రవి ప్రకటించారు. గడిచిన కొంతకాలంగా తెలుగుదేశం పార్టీలో చురుకుగా పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను తీసుకువెళుతూ అధినేత బీటెక్ రవికి అండదండలుగా ఉంటూ తనదైన పాత్ర పోషిస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి కి పులివెందుల పట్టణ అధ్యక్షుడిగా పదవి ప్రకటించడం, పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పులివెందుల పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు ముందుగా బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధి ధ్యేయంగా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

అడ్డగుట్ట ప్రశాంతి వృద్ధాశ్రమంలో నిత్యావసరాలు,వీల్ చైర్ పంపిణీ

- సేవలో 'సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్'

కడప /?కూకట్‌పల్లి (హైదరాబాద్) అక్టోబర్ 28 కదిలించే వార్త



సమాజంలో నిరుపేదలు, వృద్ధుల సేవయే పరమావధిగా 'సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్' తన మానవీయ కోణాన్ని చాటుకుంటోంది. సంస్థ నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, నేషనల్ వైస్ చైర్మన్ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు (రాజు) ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట ప్రశాంతి వృద్ధాశ్రమంలో బుధవారం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు నిత్య జీవితంలో ఉపయోగపడే టవల్స్, తాజా వండ్లు మరియు నడవలేని వారికి ఎంతో ఆసరాగా నిలిచే వీల్ చైర్‌ను పంపిణీ చేశారు. ఆశ్రమవాసులకు ప్రేమతో వస్తువులను అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ?ఈ సందర్భంగా నేషనల్ వైస్ చైర్మన్ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు (రాజు) మాట్లాడుతూ... "కష్టాల్లో ఉన్నవారిని, ఆదరణ కరువైన వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వయోభారంతో ఆశ్రమాల్లో కాలం గడుపుతున్న వారికి చిన్నపాటి సాయం అందించినా, అది వారి ముఖాల్లో ఎంతో ఆనందాన్ని నింపుతుందన్నారు. మానవత్వంతో చేసే ప్రతి సేవా కార్యక్రమం సమాజంలో మార్పుకు నాంది పలుకుతుంది" అని తెలిపారు. సమాజంలోని దాతలు, యువత ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ రమాదేవి, సిటీ డైరెక్టర్ రవితేజలతో పాటు పలువురు కౌన్సిల్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. కౌన్సిల్ సభ్యులు చేసిన ఈ ఉదార సేవలను, మానవీయ దృక్పథాన్ని ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు కొనియాడారు.

కన్వీనర్ కోట సీట్లు సైతం అమ్ముకుంటున్న బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి:

-బీఈడీ కళాశాల అక్రమాలకు కొమ్ముకాస్తున్న యూనివర్సిటీ అధికారులు:

- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్.

కడప అక్టోబర్ 28 కదిలించే వార్త



యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ కళాశాలలు కన్వీనర్ సీట్లు సైతం లక్షల రూపాయలకు అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వాటికి కొమ్ముకాస్తు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న యూనివర్సిటీ అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో యోగివేమన యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా కళాశాల భవనం, స్టాఫ్ సైతం లేకుండా కేవలం ఫీజుల కోసం అడ్మిషన్స్ నిర్వహిస్తూ కన్వీనర్ సీట్లను సైతం లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు. కన్వీనర్ కోటలో సీటు పొందిన విద్యార్థులు కళాశాలకు వెళితే లక్ష రూపాయలు ఫీజు కడితేనే సీటు అంటూ యాజమాన్యాలు విద్యార్థులను బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నాయని వారు తెలిపారు. జిల్లాలో ఏ కళాశాలకు వెళ్ళినా అదే పరిస్థితి అని వారు తెలిపారు. అన్ని కళాశాల యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి లక్షల రూపాయలకు కన్వీనర్ కోట సీట్లను అమ్ముకుంటున్నారని వారు తెలిపారు. గతంలో అనేక కాలేజీలు కనీసం బిల్డింగ్ కూడా లేకుండా నిర్వహిస్తున్నారని కళాశాలల పేర్లతో సహా పిర్యాదు చేసిన యూనివర్సిటీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు స్పందించి బీఈడీ కళాశాలల అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం రిజిస్ట్రార్ గంగిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు సైఫ్, అజ్జాన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల వైయస్ కుటుంబ పాలనకు స్వస్తి పలకండి







-జగన్మోహన్ రెడ్డి వీధి నాయకుడి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తాం

-కూటమిది చేతల ప్రభుత్వం, వైకాపాది మాటల ప్రభుత్వం

-ఒక అవకాశం ఇవ్వండి, అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాం

-పులివెందులలో కూటమి నేతలు భారీ రోడ్ షో

-పులివెందులను ప్రశాంతంగా ఉండకుండా చేసింది వైసీపీ నే

-జగన్మోహన్ రెడ్డి మీ మాటలకు భయపడే ప్రసక్తే లేదు

-పులివెందుల సభలో బీటెక్ రవి ఆగ్రహం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 28

పులివెందులలో దశాబ్దాల కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని, జగన్మోహన్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని, కూటమిది చేతల ప్రభుత్వం వైకాపాది మాటల ప్రభుత్వమని, పులివెందుల ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే అన్ని విధాల అభివృద్ధి చేసి మీ ముందు నిలబడతామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పూల అంగళ్ల సర్కిల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించారు.వైఎస్సార్‌సీపీ హయాంలో మున్సిపాలిటీలోని మొత్తం 33 వార్డులను ఏకగ్రీవం చేసుకున్నప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ ఏమైనదని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ రోజున వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకున్నారని, మరునటి రోజు టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అభ్యర్థులు నామినేషన్ల కేంద్రానికి వెళ్లిన సమయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు గతంలో నాపై అక్రమ కేసులు పెట్టారని, తాడేపల్లిగూడెంకు పరిమితం అయిన జగన్ ఇప్పుడు కార్యకర్తల గురుంచి ఆలోచన శోచనీయమని, గత ప్రభుత్వం లో వైసీపీ కార్యకర్తలకు బిల్లు లు రాక ఇబ్బంది వడ్డారని, జగన్ నువ్వు నేర్పిన విద్యే నిరజాక్ష అంటున్నారు ప్రజలు చర్చించుకుంటున్నారని, సొంత చెల్లికే అన్యాయం చేసిన జగన్, సొంత చెల్లి బెంగళూరు ప్యాలస్ లో పెళ్లి చేసుకుంటుంటే ఓరపడం లేదని, జగనన్న ఇళ్లలో అక్రమాలకు పాల్పడింది వైసీపీ ప్రభుత్వమేనని, జగనన్న ఇళ్లకు 35 వేలు అక్రమంగా వసూలు చేశారని, పులివెందుల నగిరి గుట్టలో నివాసం ఉన్నవాళ్లకు రిజిస్ట్రేషన్ చేయిస్తామని, ఆర్య వైశ్యులను అన్ని విధాలా వాడుకుని వదిలేశారని విమర్శించారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ కుటుంబం వివేకానంద రెడ్డి హత్యపై వాడిన డ్రామాలు అన్ని ఇన్ని కావని గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నాల్లో వారు అభాస పాలయ్యారన్నారు. మాజీ జెడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్ వర్సన్ అభ్యర్థి గీతా కుమారిని మరియు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల మధుసూదన్ రెడ్డి, చైర్ వర్సన్ అభ్యర్థి గీతా కుమారి, పేర్ల పార్థసారధి రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, పుష్పనాధ రెడ్డి, అమర్ మరియు ఇతర తెదేపా నేతలు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్నేహాలయ ఆశ్రమంలో ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

కడప, అక్టోబర్ 28: కదిలించే వార్త



కడప నగరంలోని ప్రకాశ్ నగర్‌లో ఉన్న స్నేహాలయ నిరాశ్రయుల ఆశ్రమంలో ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఫౌండేషన్‌కు చెందిన షేక్ మహమ్మద్ సాజిద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, పుట్టినరోజులు, ఇతర శుభ సందర్భాలను సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు, నిరాశ్రయులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందించడమే తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎఅన్నదానంతో పాటు వైద్య శిబిరాల నిర్వహణ, విద్యార్థులకు సహాయం, మొక్కల నాటడం వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నట్లు వివరించారు. శుభ సందర్భాల్లో అనవసర ఖర్చులకు బదులుగా పేదలకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పైయిశేటి సునీల్ కుమార్, జాయింట్ సెక్రటరీ యెదురురు బాబు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కనకరాజు, సోమన్ శేఖర్, కోరినేలు, హుస్సేన్, రాజు, చిన్నా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములు, ఎన్నికల ఓట్ల లెక్కింపు వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి.

-కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 28 అక్టోబర్



తిరుపతిలో మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా ఎస్.వి.ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. ఎస్.వి ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలను బుధవారం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర నిఘా ఉండేలా చూడాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు పారదర్శకంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రిటర్నింగ్ ఆఫీసర్ భరత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, అడిషనల్ ఎస్పీ రవి మనోహారాచారి, డి.ఎస్.పి భక్తవత్సల నాయుడు, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ. మహేష్, తదితరులు ఉన్నారు.

పుత్తూరు మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ట భుదతా ఏర్పాట్లు చేయాలి

-స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచాలి

-జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 28 అక్టోబర్



తిరుపతి జిల్లా పుత్తూరు మున్సిపల్ ఎన్నికలతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పుత్తూరులోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలను తిరుపతి ఆర్డీఓ రామమోహన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర నిఘా ఉండేలా చూడాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భద్రత, రిసెప్షన్ ఏర్పాట్లు, ఇతర సౌకర్యాల కల్పనలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు డీఎస్పీ రవికుమార్, పుత్తూరు మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, పుత్తూరు తహశీల్దార్ వెంకటేశ్వర్, నారాయణవనం తహశీల్దార్ భార్గవి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న నూతన కానిస్టేబుళ్లకు విధులు, ఎన్నికల బందోబస్తుపై దిశానిర్దేశం చేసిన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

-ఎన్నికల విధుల్లో క్రమశిక్షణతో, అప్రమత్తంగా బాధ్యతలు నిర్వర్తించాలి.పోలీస్ శాఖ గౌరవాన్ని కాపాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.

తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 28 అక్టోబర్





తిరుపతిలో శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుని తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో విధుల్లో చేరిన నూతన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు క్షేత్రస్థాయి విధులు, ఎన్నికల బందోబస్తు, క్రమశిక్షణ, సిబ్బంది సంక్షేమం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 167 మంది పురుషులు, 40 మంది మహిళా కానిస్టేబుల్స్‌తో కలిపి మొత్తం 207 మంది పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా, సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. నూతన సిబ్బందికి క్షేత్రస్థాయి విధుల్లో అనుభవం కల్పించడంతో పాటు, ఎన్నికల బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన సిబ్బందితో కలిపి బృందాలుగా విధుల్లో నియమిస్తామని తెలిపారు. ఎన్నికల విధులు పూర్తయిన అనంతరం సిబ్బంది ఆసక్తి, ప్రతిభ, శాఖ అవసరాలకు అనుగుణంగా తదుపరి విధుల కేటాయింపులు చేవడతామని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా ప్రొబేషనరీ కాలంలో ఉన్న సిబ్బంది విధుల నిర్వహణలో సంయమనం, బాధ్యత, వృత్తి నైపుణ్యం ప్రదర్శించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో, మీడియాతో మాట్లాడే సమయంలో, సామాజిక మాధ్యమాలను వినియోగించేటప్పుడు పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విధులకు సంబంధం లేని అంశాల్లో అనవసరంగా జోక్యం చేసుకోరాదని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడవడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ప్రవర్తిస్తూ పోలీస్ శాఖ గౌరవాన్ని కాపాడాలని తెలిపారు. నూతనంగా విధుల్లో చేరిన సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతి, నాణ్యమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించడంతో పాటు, వారి మధ్య సమాచార మార్పిడి వేగవంతం చేసి విధుల నిర్వహణకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలోనూ, సాధారణ శాంతిభద్రతల పరిరక్షణలోనూ నూతన కానిస్టేబుల్స్ చురుకైన పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన సమయంలో వేగంగా స్పందిస్తూ, అనుభవజ్ఞులైన సిబ్బంది సూచనలు పాటించాలని, తమ వృత్తి నైపుణ్యాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం ప్రతి పోలీస్ సిబ్బంది ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీలు, శ్రీనివాసులు వరిపాలన శ్రీనివాసరావు .సాయుధ దళం ఏఓ. సురేష్ బాబు మరియు అర్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు

బ్యానర్ చూడండి -- ఓటు అడగండి సాయి ట్రస్ట్ నినాదం



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 28 :

సామాజిక సేవా కార్యక్రమంలో ఇప్పుడు ముందుండే సాయి ట్రస్టు1990 అప్పటి ఎలక్షన్ కమిషనర్ టిఎన్ శేషన్ ఆదేశాల మేరకు ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహించారు. 2019,2024 సంవత్సరాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం నుండి రాష్ట్రఎలక్షన్ కమిషన్ సాయి ట్రస్ట్ ను ఎంపిక చేసి పిడబ్ల్యుడి సేవలను (PERSON WITH DIASABLE) నిర్వహించే బాధ్యతను అప్పచెప్పారు ఈ రెండు సార్వత్రిక ఎన్నికల్లో ఎంతోమంది దివ్యాంగులు అందులకు ఆసరాగా ఉంటూ వారు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతము జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో 26 సంవత్సరాల ఉన్న సమస్యలను పరిష్కరించండి మేము ఓటు అమ్ముకోము రాజకీయ నాయకుల వాగ్దానాలను నమ్ముతామా అనే బ్యానర్ను సాయి ట్రస్ట్ ఆఫీస్ ముందు మొత్తము సాయి ట్రస్ట్ బృందం ప్రధాన సమస్యలు పరిష్కరించే వారికే ఓటు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. 1)ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన డంపింగ్ యార్డ్ ను తొలగించాలి 2)కొత్త ధహనవాటికలు ఏర్పాటు చేయాలి పే రుగుతున్న జనాభా వర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రికల్ బర్నింగ్ ఏర్పాటు చేయాలని పాత వాటినినిర్వహణ మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత తీసుకోవాలి అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోరోజుఎంతోమంది నిత్యము చనిపోతూ ఉంటారు వారి అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు కొత్త దహన వాటికను ఏర్పాటు చేయాలి ముఖ్యంగా కాల్చడం పద్ధతిని ప్రోత్సహించాలి నగరం పెరుగుతున్న వల్ల ప్రతి ఒక్కరిని పూడ్చి పెట్టడం అసాధ్యం అవుతుంది అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న అన్ని దహన వాటికలను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తీసుకొని వాటికి ఒక నిర్దిష్టమైన ధరను నిర్ణయించి ఆ ధరను మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో చెల్లించే విధంగా ఏర్పాటు, చేస్తే డెత్ సర్టిఫికేట్ కూడా ఈజీ అవుతుంది.(లేదా) కార్పొరేషన్ పరిధిలో ఒక ఏదైనా స్వచ్ఛంద సంస్థ ద్వారా వీటిని నిర్వహణ ఏర్పాటు చేయాలి దీని వలన ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉంటుంది 3) ఎంతోమంది గోవుల సంరక్షణను విస్మరించి రోడ్లమీదకువదులుతున్నారు అటువంటి ఒట్టిపోయిన (పాలు ఇవ్వలేని గోవుల) సంరక్షణ కొరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక గోశాల ఏర్పాటు చేయాలి 4) నగరంలోని యాచకులకు పేద ప్రాంతాల్లో వివిధ ప్రాంతాల్లో ఫుట్పాత్ల మీద పడుకునే నిరుపేదల కొరకు ఒక నైట్ షెల్టర్ ఏర్పాటు చేయాలి 5)మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి యువతకు నైపుణ్యాలను పెంచే విధంగా చేయాలి 6)మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల భద్రత కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి దేవిధంగా కార్మికుల సంఖ్యను పెంచి వారిచే ప్రతి నిత్యము పర్యవేక్షణ క్లీన్ సిటీగా చేయాలి 7) సంపూర్ణ ప్లాస్టిక్ బ్యాన్ చేయాలి 8) పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి



తిరుమల సమాచారం: 10 కంపార్ట్‌మెంట్లలో భక్తులు, సిఫార్సు లేఖల రద్దు

-శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 8 గంటల సమయం
-మంగళవారం హుండీ ద్వారా రూ. 4.84 కోట్ల ఆదాయం
-ఎన్నికల కోడ్ కారణంగా సిఫార్సు లేఖలపై దర్శనాల రద్దు
-ఘాట్ రోడ్లలో ప్రయాణించేవారు అప్రమత్తంగా ఉండాలని సూచన

కదిలించే వార్త, అక్టోబర్ 28:

తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం ఉదయం అందిన సమాచారం మేరకు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 10 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి సర్వదర్శనం లభించేందుకు సుమారు 8 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. మంగళవారం ఒక్కరోజే 79,774 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, వారిలో 21,886 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.84 కోట్లు వచ్చినట్లు టీటీడీ వెల్లడించింది. అలాగే, నిన్న ఒక్కరోజే 4.01 లక్షల లడ్డూ ప్రసాదాలు విక్రయించగా, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్‌తో కలిపి మొత్తం 2.04 లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు

మరోవైపు, 2027 జనవరి నెలకు సంబంధించిన రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవారి సేవ మరియు ఇతర ఆర్జిత సేవల టికెట్ల ఆన్‌లైన్ కోటాను టీటీడీ ఇప్పటికే విడుదల చేసింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, సిఫార్సు లేఖలపై




కేటాయించే దర్శనాలను నిలిపివేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. కేవలం స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే దర్శన నదుపాయం కల్పిస్తున్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ఆఫ్‌లైన్ టోకెన్ల జారీ ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోంది. వర్షాల ప్రభావం నేపథ్యంలో ఘాట్ రోడ్లలో ప్రయాణించే వాహనదారులు, కాలినడక మార్గాల్లో వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ యంత్రాంగం సూచించింది.

ఏపీ తీరంపై బ్రర్నాబీ విలయం.. 150 కి.మీ. వేగంతో గాలులు, కుండపోత వర్షాలు

-ఏపీ తీరంపై అర్నాబ్ విలయం.. 150 కి.మీ. వేగంతో గాలులు, కుండపోత వర్షాలు
-యానాం వద్ద తీరం దాటడం ప్రారంభించిన అర్నాబ్ అతి తీవ్ర తుపాను
-గంటకు 150 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు
-భారీ వర్షాలతో కోస్తా జిల్లాలు అతలాకుతలం.. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలమట్టం
-వేగంగా సహాయక చర్యలు.. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల మోహరింపు
-ఇంకా కొన్ని గంటల పాటు కొనసాగనున్న తీరం దాటే ప్రక్రియ

కదిలించే వార్త, అక్టోబర్ 28 :

'అర్ణబ్' అతి తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లో విధ్వంసం సృష్టిస్తోంది. బుధవారం తెల్లవారుజామున బాపట్ల-విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో తీరం దాటడం ప్రారంభించిన ఈ తుపాను.. ప్రస్తుతం కాకినాడ, యానాం పరిసరాల్లో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తుండగా, కొన్ని సమయాల్లో గాలి వేగం గంటకు 150 కిలోమీటర్లకు చేరుకుంటోందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తుపాను గంటకు కేవలం 3 కిలోమీటర్ల వేగంతో వాయవ్య దిశగా కదులుతోంది. ఈ నేపథ్యంలో తీరం దాటే ప్రక్రియ మరో మూడు గంటల పాటు కొనసాగవచ్చని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను ప్రభావంతో తీర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు, భయంకరమైన సముద్రపు అలలు ఎగిసిపడుతున్నాయి. తుపాను తీరం దాటే సమయంలో సముద్రపు అలలు 1.5 నుంచి 2.5 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉందని విశాఖ ఐఎండీ హెచ్చరించింది. ముఖ్యంగా కాకినాడ, యానాం, గోదావరి నదీ ముఖద్వారం వద్ద దీని ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. తుపాను తీవ్రత దృష్ట్యా కాకినాడ పోర్టులో 10వ నంబర్ ప్రమాద హెచ్చరికను, విశాఖపట్నం, గంగవరం, భీమునిపట్నం పోర్టులలో 9వ నంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఇప్పటికే తుపాను ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. యానాం సమీపంలోని జాతీయ రహదారి 216పై బలమైన గాలులకు చెట్లు కూలిపోయాయి. ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు తుపాను పరిస్థితిని ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఏపీలోని మూడు విమానాశ్రయాల్లో విమాన సర్వీసులను రద్దు చేశారు. తుపాను పూర్తిగా తీరం దాటి బలహీనపడే వరకు ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని, సముద్ర తీరానికి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

అంతర్జాతీయ ఆర్చర్ గణేష్ మణిరత్నంను అభినందించిన శాప్ చైర్మన్ రవి నాయుడు



తిరుపతి కదిలించే వార్త 28 అక్టోబర్

తిరుపతిలోదఆంధ్రప్రదేశ్‌కు చెందిన అంతర్జాతీయ ఆర్చర్ గణేష్ మణిరత్నం ఇటీవల జపాన్‌లో జరిగిన 20వ ఏషియన్ గేమ్స్‌లో పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో కాంస్య పతకాన్ని, పురుషుల కాంపౌండ్ టీమ్ విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించి ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా, గణేష్ మణిరత్నం ఈరోజు తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ రవి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం గణేష్ మణిరత్నంను అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభను కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన విజయాలు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భవిష్యత్తులోనూ గణేష్ మణిరత్నం మరిన్ని విజయాలు సాధించి, ఆంధ్రప్రదేశ్‌కు, భారతదేశానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని రవి నాయుడు ఆకాంక్షించారు.

అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటేయండి

-అలిరెడ్డిపల్లి, తువ్వపల్లిలో జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మ ప్రచారం



వేంపల్లె అక్టోబర్ 28 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో గతంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మ ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని అలిరెడ్డిపల్లి, తువ్వపల్లి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి, ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వెంకట శివమ్మ మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వేంపల్లి ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే అలిరెడ్డిపల్లి బ్రిడ్జి, డిగ్రీ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాల, ఫైర్ స్టేషన్ వంటి కీలక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ పనిచేస్తోందని, ప్రజల ఆదరణతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. గ్రామాల అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు తమకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు రవికుమార్ రెడ్డి, షబ్బీర్ వలి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెల్లెలి పెళ్లి పిలుపులకు వెళ్లి.. తిరిగిరాని లోకాలకు!

-రోడ్డు ప్రమాదంలో అన్న మృతి.. పెళ్లి కూతురికి తీవ్ర గాయాలు





వేంపల్లె అక్టోబర్ 28 (కదిలించే వార్త):

చెల్లెలి పెళ్లి పిలుపుల కోసం బంధువుల ఇళ్లకు వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్న మృతి చెందగా, పెళ్లి కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో విషాదం అలుముకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. వైఎస్సార్ జిల్లా వేంపల్లె మండలం కత్తులూరు గ్రామానికి చెందిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (28) వేంపల్లెలో వాహనాలు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. పులివెందుల మండలం ఎర్రిపల్లెలో నివాసం ఉంటున్న తన చిన్నమ్మ కుమార్తె లక్ష్మి అనిత వివాహం జరగనుండటంతో, బంధువులను పెళ్లికి ఆహ్వానించేందుకు ఆమె వేంపల్లెకు వచ్చింది.ఈ నేపథ్యంలో బుధవారం చంద్రశేఖర్ రెడ్డి తన చెల్లెలైన పెళ్లి కూతురు లక్ష్మి అనితను మోటారు బైక్‌పై తీసుకొని అయ్యవారిపల్లెకు వెళ్లాడు. బంధువులకు పెళ్లి పిలుపులు ఇచ్చిన అనంతరం తిరిగి వస్తుండగా పాములూరు--అయ్యవారిపల్లె మధ్యలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న చంద్రశేఖర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.బైక్‌పై ఉన్న పెళ్లి కూతురు లక్ష్మి అనిత తీవ్రంగా గాయపడటంతో వెంటనే వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. మృతదేహాన్ని వేంపల్లె ఆసుపత్రికి తరలించారు.చెల్లెలి పెళ్లి ఘనంగా జరగాలని బంధువులను ఆహ్వానించేందుకు వెళ్లిన చంద్రశేఖర్ రెడ్డి తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పెళ్లి వేడుకతో కళకళలాడాల్సిన కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొనడంతో బంధువులు, గ్రామస్థులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ని, పాస్టర్ ఫెలోషిప్, పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రార్థనలు







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24:

యాదవ కళ్యాణ మండపంలో అనంతపురం నగరపాలక సంస్థకు పోటీ చేయుచున్న కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ని అనంతపురం అర్బన్ లో ఉన్న పాస్టర్ ఫెలోషిప్ మరియు పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రార్థన లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ సత్య కుమార్, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు బిజెపి సీనియర్ లీడర్ సంధి రెడ్డి శ్రీనివాసులు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా నాగరాజు,జిల్లా పాస్టర్స్, అనంతపురం పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ మరియు హోలీ ఫైర్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఫెడ్రిక్ పాల్గొన్నారు.

నగరంలో హోరెత్తిన కూటమి నాయకుల ప్రచారాలు















-52, 58 డివిజన్లలో కూటమి నాయకుల భారీ రోడ్ షో

-56, 58 డివిజన్ లలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-గజమాలతో ఘన స్వాగతం పలికిన వేలాది మంది ప్రజలు

- కేంద్రం నుంచి నిధులు కావాలంటే ఎన్డీఏని గెలిపించండి.. మంత్రి సత్య కుమార్

-అరాచక పాలన మరోసారి రాకూడదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-చెప్పినవి చేసాం, చెప్పనవి కూడా చేశామన్న ఎంపీ పార్థసారథి

-ఎన్డీఏ పాలన ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 28 :

అనంతపురం నగరంలో కూటమి నాయకుల ప్రచారాలతో పోరెత్తింది. 52, 58 డివిజన్లలో నిర్వహించిన రోడ్డు షో కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ , అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి సంయుక్తంగా పాల్గొన్నారు. 52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దలవాయి కుమార్, నరేంద్ర డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి నాగరత్నమ్మ, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ రోడ్ షోకు వేలాది సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి నేతలకు గజమాలలతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రచారం పొడవునా ఎటు చూసినా "జై చంద్రబాబు, జై మోడీ, జై పవన్ కళ్యాణ్" అనే నినాదాలతో నగర వీధులు హోరెత్తాయి. ఈ ప్రచార కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి అరాచక పాలనలో దాడులు, దౌర్జన్యాలు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి గట్టి తీర్పు ఇచ్చి కూటమి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా మరియు పెద్ద ఎత్తున వేగవంతం చేశామన్నారు. రాష్ట్రానికి రూ. 20 లక్షల కోట్ల వరకు అభివృద్ధి నిధులు తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో కియా పరిశ్రమ వస్తే, ప్రస్తుతం పుట్టవర్తి ప్రాంతానికి యుద్ధ విమానాలు తయారు చేసే భారీ పరిశ్రమ కూడా వచ్చిందన్నారు. వైసిపి హయాంలో అక్రమ మద్యం, గంజాయి దందా విచ్చలవిడిగా సాగాయని, ఆస్తి పత్రాల మీద కూడా జగన్మోహన్ రెడ్డి తన బొమ్మ వేసుకున్నారని విమర్శించారు. చివరకు ఇళ్లలోని చెత్తపై కూడా పన్ను వేసి ప్రజలను పీడించారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ చెత్త పన్నును పూర్తిగా తొలగించిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులకు భారీగా పింఛన్లు ఇస్తున్నామని, ఆరోగ్య శాఖలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరిచామని చెప్పారు. మహిళా సాధికారత దిశగా అనేక పథకాలను నేరుగా మహిళల పేరు మీదే ఇస్తున్నామని వివరించారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది కాబట్టి నగరంలోనూ ఎన్డీఏ అభ్యర్థులను గెలిపిస్తేనే నిధులు వస్తాయని, వైసిపికి వేసే ఓటు పూర్తిగా వృథా అవుతుందని మంత్రి అన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఒక సాధారణ పార్టీ కార్యకర్తగా, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన వడ్డెర కులానికి చెందిన దలవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారన్నారు. ఇది బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఏ ఎన్నికలూ జరగకూడదనే దురుద్దేశం ఉందని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పులివెందుల, పుంగనూరు వంటి వైసిపి ఎమ్మెల్యేలు ఉన్న చోట్లే గొడవలు జరుగుతున్నాయని, ఒకవేళ ఎన్నికలు ఆగిపోతే కేంద్ర నిధులు రావని, తద్వారా అభివృద్ధి ఆగిపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే కుట్ర వైసీపీ చేస్తోందన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్లు ఇవ్వాలని తాము భావిస్తే గతంలో వైసిపి నేతలు హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని, అయినప్పటికీ తాము పార్టీ వరంగా 34% కంటే ఎక్కువ సీట్లను బీసీలకే కేటాయించామన్నారు. అనంతపురంలో మేయర్ అభ్యర్థిగా అజేష్ బాబు గెలిస్తే నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును అక్కడి నుండి తొలగించి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ తెస్తామని, అక్కడ సుందరమైన పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. అజేష్ బాబుకు మేయర్ సీటు కేటాయించగానే ఢిల్లీ చూపు అనంతపురం వైపు మళ్లిందని, ఆయన గెలిస్తే ప్రధాని మోడీ నుండి నేరుగా నిధులు వస్తాయని, మంత్రి సత్యకుమార్ నిరంతరం సహకరిస్తారని భరోసా ఇచ్చారు. నగర అభివృద్ధి కోసం అజేష్‌తో పాటు 62 మంది కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించి 100 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి ఘనవిజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం నగరం అత్యంత వేగంగా ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. కేవలం రహదారులు, డ్రైనేజీలు వంటి కనీస మౌలిక వసతుల కోసమే నగరంలో రూ. 300 కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడించారు. నరేంద్ర మోడీ ఆలోచన, చంద్రబాబు యుక్తి, పవన్ కళ్యాణ్ శక్తి కలిస్తే ఒక మహాశక్తిగా మారి అభివృద్ధి, సంక్షేమాన్ని నడిపిస్తున్నాయన్నారు. నగరం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీ మేయర్ అభ్యర్థితో పాటు 62 స్థానాల్లో కూటమి గెలవడం చారిత్రాత్మక అవసరమన్నారు. గత ఐదేళ్ల పాలనలో నగరంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కూటమి అభ్యర్థులు గెలిస్తే నగర రూపురేఖలను పూర్తిగా మారుస్తారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు అధునాతన పార్కులు నిర్మించి, డంపింగ్ యార్డ్ రహిత అనంతపురాన్ని చూపిస్తామని హామీ ఇచ్చారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ, తాము ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాకుండా, చెప్పని హామీలను సైతం నెరవేరుస్తున్నామని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు రాకెట్ వేగంతో సాగుతున్నాయన్నారు. అనంతపురం జిల్లాకు కీలకమైన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు కాలువ విస్తరణ పనులను రూ. 3,500 కోట్లతో చేపట్టి నాలుగు వేల క్యూసెక్కుల నీరు వచ్చేలా మార్పులు చేశామన్నారు. అంతేకాకుండా జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకువస్తున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి ఇలాగే నిరంతరాయంగా కొనసాగాలంటే నగర ప్రజలంతా ఆలోచించి మేయర్ అభ్యర్థి అజేష్ బాబుతో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

బీజేపీ, జనసేన అభ్యర్థుల డివిజన్లపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్

-కూటమి తరుపున విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు

-5, 6, 17, 18, 52, 54, 56, 58 డివిజన్లలో ఎమ్మెల్యే ప్రచారం

-చెప్పాం చేశాం.. భవిష్యత్ లో కూడా చేస్తామన్న ఎమ్మెల్యే

-వైసీపీకి ఓటు వేస్తే అరాచకం, వినాశనానికి వేసినట్టేనన్న దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 28 :











మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరింత దూకుడు పెంచారు. కేవలం టీడీపీ అభ్యర్థుల తరుఫున మాత్రమే కాకుండా జనసేన, బీజేపీ డివిజన్లలో స్వయంగా ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ఐక్యతను చాటుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. బుధవారం రోజు జనసేన, బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న డివిజన్లపై ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వారి గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే ప్రచారానికి నగర ప్రజల నుంచి ముఖ్యంగా మహిళల నుంచి మంచి స్పందన కనిపించింది. బుధవారం ఉదయం 17వ డివిజన్ జనసేన అభ్యర్థి భవాని రవి కుమార్, 18వ డివిజన్ బీజేపీ అభ్యర్థి రాజేష్, 6వ డివిజన్ టీడీపీ అభ్యర్థి ప్రసన్నలక్ష్మి, 5వ డివిజన్ కల్పన రాణిలతో ప్రచారంలో పాల్గొన్నారు. సాయంత్రం 56వ డివిజన్ టీడీపీ అభ్యర్థి లక్ష్మిరెడ్డి, 52వ డివిజన్ దళవాయి కుమార్, 58వ డివిజన్ టీడీపీ అభ్యర్థి నాగరత్న, 54వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సరళతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల ప్రచార సభల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. గత ఐదేళ్ల వైసిపి పాలన అరాచకాలు, దోపిడీలతో సాగిందన్నారు. గొడ్డలి పార్టీ నేతలు దౌర్జన్యాలు, దాడులతో నగర సంపదను దోచుకుతిన్నారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. గతంలో వారు దాడులు చేసి అక్రమంగా ఏకగ్రీవాలు చేసుకున్నారని, ఈ రోజు కూడా రాష్ట్రంలో ఎక్కడ గొడవలు జరుగుతున్నాయో చూస్తే, అది వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్న పులివెందులు, పుంగనూరులోనేనని విమర్శించారు. వాళ్లే అలజడులు సృష్టిస్తూ, అనంతపురంలో కూడా మత కలహాలు రేపాలని చూస్తున్నారన్నారు. వారు ఎంత రెచ్చగొట్టినా తాము ఎంతో సంయమనంతో ఉంటూ నగర ప్రశాంతతను కాపాడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన కోట్ల రూపాయల మంచినీటి నిధులను దారిమళ్లించి ప్రజలను వంచించిందన్నారు, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేస్తూ ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన శ్రమించే యువకుడని, అజేష్ గెలిస్తే అనంతపురం నగరంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చూపు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కూటమి ప్రభుత్వానికి తోడుగా ఇక్కడ కార్పొరేషన్‌లోనూ కూటమి గెలిస్తే 'త్రిబుల్ ఇంజన్ సర్కార్' పవర్ ఉంటుందన్నారు. అనంత సాగరం చెరువును హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో సుందరంగా మారుస్తామని, నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా తీసుకొస్తామని చెప్పారు. వైసీపీకి ఓటు వేస్తే అరాచకానికి వేసినట్టేనని.. ప్రజలంతా గమనించి మేయర్ అభ్యర్థి అజేష్ తో పాటు 62డివిజన్లలో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు

‘ఫ్యాన్ గుర్తు’కు ఓటు వేయండి....
















-వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 28 :

అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్, కార్పొరేటర్ గవ్వల లీలావతి వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్ర రెడ్డి, ఎరిపెరెడ్డి, మహిళ నాయకురాలు శ్రీదేవి రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

2వ రోజు ముమ్మరంగా ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రితల ఎన్నికల ప్రచారం

-59, 60, 61, 62, 37, 36, 19, 20 డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం

-దగ్గుపాటి శ్రీలక్ష్మి మహిళల నుంచి అనూహ్య స్పందన

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 28 :

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రితలు రెండవ రోజు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం ఉదయం 59, 60, 61, 62 డివిజన్ లలో, సాయంత్రం నగరంలోని 37, 36, 19, 20వ డివిజన్లలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారం చేశారు. స్థానిక మహిళా నేతలు, కూటమి నాయకులతో కలిసి ఆమె ప్రతి ఇంటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. 59వ డివిజన్ టిడిపి అభ్యర్థి రాయల్ మురళి, 60వ డివిజన్ టిడిపి అభ్యర్థి ఆదెమ్మ, 61వ డివిజన్ టిడిపి అభ్యర్థి జయమ్మ, 62వ డివిజన్ బిజెపి అభ్యర్థి నాగవేణి, 37వ డివిజన్ టిడిపి అభ్యర్థి డి.చంద్రకళ, 36వ డివిజన్ బీజేపీ అభ్యర్థి మల్లేశ్వరి, 19వ డివిజన్ టిడిపి అభ్యర్థి నియాజ్, 20వ డివిజన్ అభ్యర్థి జాస్మి ఇతర నాయకులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. దగ్గుపాటి శ్రీలక్ష్మి మహిళా ఓటర్ల నుండి అనూహ్య స్పందన లభించింది. మహిళలు ఆమెకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి గత రెండున్నర ఏళ్లుగా కూటమి ప్రభుత్వం నగరంలో చేపట్టిన రికార్డు స్థాయి అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. నగర సమగ్ర వికాసం కోసం, మౌలిక వసతుల కల్పన నిరంతరాయంగా సాగాలన్నా మున్సిపల్ కార్పొరేషన్‌లో కూటమి జెండా ఎగరడం ఎంతో అవసరమన్నారు. కేంద్రం, రాష్ట్రంలో, స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. నగర మేయర్ గా అజేష్ గెలిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలంతా మేయర్ తో పాటు 62డివిజన్ లోని కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని శ్రీలక్ష్మి కోరారు.











అనంతపురం అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.....





-ఎన్నికల ప్రచారంలో అనంత, శైలజానాథ్, నరేష్ కుమార్ రెడ్డి, మేయర్ అభ్యర్థి సి.రమేష్.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 28 :

37, 38వ డివిజన్ లలో మేయర్ అభ్యర్థి సి.రమేష్, కార్పొరేటర్ అభ్యర్థులు బలరాం రామ్, సందీప్ కుమార్ లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్. ప్రజలతో మమేకమవుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి, సాకే శైలజానాథ్ ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనను, ఈ రెండున్నరేళ్ల పాలనను వివరించిన నాయకులు చంద్రబాబు ఇచ్చిన హామీలు..అమలు చేయని వైనాన్ని, నిత్యావసర సరుకుల ధరలను గుర్తు చేసిన నాయకులు. అనంతపురం అభివృద్ధి వైయస్సార్ సీపీ తోనే సాధ్యం అంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్న మేయర్ అభ్యర్థి సి.రమేష్















కూటమి నేతల్లో ఓటమి భయం?

-అధికారాన్ని అడ్డుపెట్టుకుని గెలవాలన్న కుయుక్తులు

-పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్, ఎస్పీలదే

- రెండున్నరేళ్లుగా అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలతో విసుగెత్తిన ప్రజలు

-ఏ డివిజన్‌కు వెళ్లినా వైఎస్ఆర్‌సీపీకి అపూర్వ ఆదరణ

-రెండున్నరేళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణ పనులు ఎందుకు పూర్తి చేయలేదు?

-మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

-అనంతపురంలో ఎమ్మెల్యే అరాచకాలపై ఏనాడైనా స్పందించారా?

-ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచింది వైఎస్ఆర్‌సీపీనే

-ఎన్నికల ప్రచారంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

-మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి 44, 42, 40, 41డివిజన్లలో ప్రచారం

-ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 28 :

























అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచినా రెండున్నరేళ్లలోనే ప్రజాప్రతినిధుల చేసిన అరాచకాలను ప్రజలు గుర్తించారని తెలిపారు. బుధవారం నగరంలోని 44, 42, 40, 41 డివిజన్లలో వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో కలిసి ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు నిహార్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, లీలావతి, హేమావతి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనా వైఫల్యాలను వివరించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, దీన్ని గ్రహించే అలజడి సృష్టించాలని కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు. అనంతపురం నగర పాలక సంస్థ మేయర్‌తో పాటు 62 డివిజన్లకు నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనుందని, ఈ క్రమంలో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో కూటమి నేతలు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో రెండున్నరేళ్లుగా దోపిడీ రాజ్యం కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్షంగా తాము పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. నగరంలో అధికార పార్టీ నేతలు కబ్జాలకు తెగబడుతుంటే ప్రజలకు అండగా నిలబడ్డామని తెలిపారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు భక్షకులుగా మారిపోయారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు వ్యతిరేకంగా వస్తుందని గ్రహించి వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుంటున్నారని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు.. 2024 నుంచి ఇప్పటి వరకు కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమే అధికారంలో ఉందని.. ఈ సమయంలో వాళ్లు ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలవాలని మంత్రి సత్యకుమార్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు రాలేదని.. పోలింగ్ కూడా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఏ అధికారి అయినా కూటమి నేతలకు కీలుబొమ్మలుగా మారితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఒక పార్టీకి అనుకూలంగా ఉంటామనే రీతిలో వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రకటిస్తున్న హామీలు, వాగ్దానాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. వైసీపీని గెలిపిస్తే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కేంద్రంతో తనకున్న పరిచయాలతో అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి విస్తరణ పనులను రూ.300 కోట్లతో శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. అందుకు అవసరమైన స్థలాలు సేకరించి నిర్మాణాలు కూడా చేపట్టామని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆస్పత్రి విస్తరణ పనులు నిలిచిపోయాయో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ సమాధానం ఇవ్వాలన్నారు. ఈ పనులను అతీగతీలేకుండా వదిలేసి ఇప్పుడు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ అంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. రెండున్నరేళ్లుగా అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలు చేస్తుంటే ప్రజలకు ఎందుకు అండగా ఉండలేకపోయారని ప్రశ్నించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మరోసారి మోసపోతే అనంతపురం నగరం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తుందని తెలిపారు. అనంతపురం నగర అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు 62 డివిజన్లలో వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710